teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 381 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 25 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## అవినీతి ఆరోపణలతో ఆరుగురిపై వేటు

**గనుల శాఖలో డిప్యుటేషన్ జీఎంల బదిలీలకు సర్కార్ నిర్ణయం**

**అవినీతి ఫిర్యాదులపై విచారణతో చర్యలు**



హైదరాబాద్, మే 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గనులు, భూగర్భ శాఖలో అవినీతి ఆరోపణలతో ఆరుగురు అధికారులపై వేటేసింది ప్రభుత్వం. గనుల శాఖలో డిప్యుటేషన్ పై జీఎంలుగా పని చేస్తున్న పాండురంగారావు, దేవేందర్ రెడ్డి, ప్రశాంతి, ప్రాజెక్టు ఆఫీసర్స్ దశరథం, తోట శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ లను మాతృ సంస్థలకు బదిలీ చేసింది. అధికారుల అవినీతిపై ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపి చర్యలు తీసుకుంది ప్రభుత్వం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2 లో

# నిరుద్యోగ భారతంలో మరో అంకం

## ఐఐటిల్లో చదివిన వారికే ఉద్యోగాలు నిల్

## కేంద్రం తీరుతో కానరాని ఉద్యోగాలు

తెలంగాణ బ్యూరో, మే 24 (తీన్మార్ న్యూస్): దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నా..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోలేక పోతున్నా బిజెపిలో అంతర్మథనం జరగడం లేదు. ఎందుకిలా అవుతుందో అన్న ఆలోచన చేయడం లేదు. పట్టాలు పట్టుకుని రోడ్డెక్కుతున్న నిరుద్యోగల సంఖ్య ఏటా కోట్లకు చేరుతోంది. తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఘతన వహించిన ప్రధాని మోడీ నిరుద్యోగం గురించి మాట్లాడడం లేదు. ఐఐటిల్లో చదివి పట్టాలు పుచ్చుకున్న వారికే ఉద్యోగాలకు దిక్కులేకుండా పోయింది. ఇక

మిగతా 2 లో






## జీవన్ రెడ్డి "మాల్" మళ్ళీ ఓపెన్

**అద్దె బకాయిలు చెల్లించలేదని మాల్ కు తాళం**

**రీఓపెన్ కు కోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, మే 24 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి ఆర్టీసీ అధికారులు బిగ్ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. నిజామాబాద్ లోని ఆర్టీసీ బస్ స్టేషన్ జీవన్ రెడ్డికి సంబంధించిన మాల్ కు అద్దె బకాయిలు రూ.2.50 కోట్లు

మిగతా 2 లో



## మల్లారెడ్డిని వెంటాడుతున్న "భూ అక్రమ" వివాదాలు

**ప్రభుత్వం మారగానే ఒక్కొక్కటిగా వెలుగులోకి ఘటనలు**

**తాజాగా అక్రమ రోడ్డును హెచ్ఎండిఏ అధికారులు కూల్చివేత**

మేడ్చల్, మే 24(తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యేకు మల్లారెడ్డికి మరో షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వెలుగులోకి రాని తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం మారగానే ఒక్కొక్కటిగా

మిగతా 2 లో



## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సీఈసీ గ్రీన్ సిగ్నల్

### సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వేడుకల నిర్వహణకు నిర్ణయం

హైదరాబాద్, మే 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈసీ అనుమతి ఇవ్వడంతో జూన్ 2వ తేదీన ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లపై మే 24వ తేదీ శుక్రవారం ఉన్నతాధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష చేశారు. తొలుత అమరవీరుల స్థూపం


మిగతా 2 లో

## గ్రూప్- 1 పోస్టుల భర్తీకి ఓఎంఆర్ పద్ధతిలో..?

**పరీక్ష నిర్వహణ ఓఎంఆర్ లేదా సీబీఆర్‌టీ యోచనలో టీజీపీఎస్సీ**

**దీనిపై చివరి నిర్ణయం కమిషన్ తీసుకోనున్నట్లు సమాచారం**

హైదరాబాద్, మే 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో 563 గ్రూప్- 1 పోస్టుల భర్తీ కోసం ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు టీజీపీఎస్సీ ఇంతకు ముందు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. జూన్ 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరగనుంది. 2022లో విడుదలైన గ్రూప్ -1



మిగతా 2 లో

## ఆర్టీసీ కొత్త లోగో షేర్‌తో బీఆర్ఎస్ నేతలపై కేసులు

**ఫేక్ న్యూస్ ప్రచారం చేసే కాంగ్రెస్ నేతలపై కేసులు పెట్టరా**

## ప్రభుత్వం తీరుపై కేటీఆర్ సీరియస్



తెలంగాణ బ్యూరో, మే 24 (తీన్మార్ న్యూస్): ఆర్టీసీ కొత్త లోగో షేర్ తో పలువురు బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు. దీనిపై కేటీఆర్ సీరియస్ ఫేక్ న్యూస్ ప్రచారం చేసే కాంగ్రెస్ పై ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్న న్యాయం కోసం ఇద్దర్ని కోర్టుకు లాగుతామని హెచ్చరిక టీఎస్ ఆర్టీసీ కొత్త లోగో ప్రచారం విషయంలో బీఆర్ఎస్ నాయకులు, మద్దతుదారులపై కేసులు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

మిగతా 2 లో

## ఇంజినీరింగ్ లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**జూన్ 27న ప్రారంభం కానున్న ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ**

**స్పాట్ అడ్మిషన్లకు ఆగస్టు 17న మార్గదర్శకాల విడుదల**



హైదరాబాద్, మే 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎంసెట్ ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి బిగ్ అప్డేట్ వచ్చేసింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు శుక్రవారం విద్యాశాఖ అధికారులు వివరాలను వెల్లడించారు. జూన్ 27వ తేదీ నుంచి ఇంజినీరింగ్

మిగతా 2 లో



## తీన్మార్ మల్లన్నపై "బీఆర్ఎస్" తప్పుడు ప్రచారం

**ప్రజల పక్షాన పోరాడిన తీన్మార్ మల్లన్నను ఆశీర్వదించాలి**

**ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో మంత్రి సీతక్క**

బీఆర్ఎస్ పార్టీపై మంత్రి సీతక్క ఫైరయ్యారు. పెంపుడు మనుషులను పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వాళ్లు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారంటూ తీవ్రంగా మండిపడ్డారు. ములుగు జిల్లా మండలంలోని ఇంచెర్ల గ్రామం లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.

ములుగు, మే 24 (తీన్మార్ న్యూస్): ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడిన తీన్మార్ మల్లన్నపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు కేసులుపెట్టి జైలుకు పంపిందన్నారు. వందల కోట్లు ఖర్చుపెట్టి అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలవకుండా చేయాలని

మిగతా 2 లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కేసులో ట్విస్ట్

**అరెస్ట్ విధానం, పాత్ర గురించి కౌంటర్ కాపీని కవిత న్యాయవాదికి అందజేయాలి**

**మెయిల్ ద్వారా ఇవ్వాలని ఈడీ, సీబీఐని హైకోర్టు ఆదేశాలు**


న్యూ ఢిల్లీ, మే 24 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్యే కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ కేసులో వాదనలను సోమవారానికి వాయిదా

మిగతా 2 లో

## టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణ పనులను గాలికి వదిలేసింది ప్రభుత్వం

**ఆస్పత్రుల పనులను మంత్రి కోమటిరెడ్డి అడ్డుకోవడం దారుణం**

**ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు**



హైదరాబాద్, మే 24 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అడ్డుకోవడం దారుణమన్నారు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు. పెరుగుతున్న జనాభా అవసరాలకు

మిగతా 2 లో

## "హెూటల్లల్లో" ఫుడ్ బాగోలేకపోతే ఇలా పిర్యాదు చేయొచ్చు


**GHMC నెం 040 21111111కు కాల్ చేయ్.. కంప్లైంట్ ఇయ్**

**నెంబర్లు 24 గం పని చేస్తాయి.. 24 గంటల్లోనే చర్యలు**

హైదరాబాద్, మే 24 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సిటీలో రిజిస్టర్ చేయించుకున్న హెూటల్స్ అక్షరాల 66 వేల హెూటల్స్. ఇవి కాకుండా రోడ్డు పక్కన ఉండే చిన్న చిన్న హెూటల్స్ మరికొన్ని వేలు ఉంటాయి. రోజూ లక్షల మంది ఈ హెూటల్స్ ద్వారా ఆకలి తీర్చుకుంటుంటారు. భోజనం, డ్రింక్స్

మిగతా 2 లో



## ఈ నెల 27న ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్

**కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ**

**పట్టబద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడి**

.. వివరాలు 2లో

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సీఈసీ గ్రీన్ సిగ్నల్

**మొదటి పేజీ తరువాయి**

గన్ పార్క్ దగ్గర సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించనున్నారు. అక్కడ నుంచి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ కి వెళ్లనున్నారు. రాష్ట్రం వచ్చి పదేండ్లు పూర్తైన సందర్భంగా వైభవంగా వేడుకలు నిర్వహించేలా సర్కార్ ప్లాన్ చేస్తోంది. పదేండ్ల పండుగను ఊరువాడలా నిర్వహించాలని కసరత్తు చేస్తోంది. ఆవిర్భావ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. అదే రోజు రాష్ట్ర గీతం, రాష్ట్ర చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనుంది కాంగ్రెస్ సర్కార్. వేడుకల్లో గీతంతో పాటు రాష్ట్ర రాజముద్ర ఆవిష్కరించేందుకు కసరత్తు చేస్తోంది.

# గ్రూప్- 1 పోస్టుల భర్తీకి ఓఎంఆర్ పద్ధతిలో..?

**మొదటి పేజీ తరువాయి**

నోటిఫికేషన్‌ను రద్దు చేసిన కమిషన్ 563 ఉద్యోగాలతో ఈ ఏడాది ఫిబ్రవరిలో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పరీక్షకు మొత్తం 4.03 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష కేంద్రాల గుర్తింపు, భద్రతా ఏర్పాట్లు తదితర వాటిపై కమిషన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. మరోవైపు ప్రిలిమ్స్‌ను ఓంఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి అభ్యర్థులకు ఇప్పటికే సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షను ఓఎంఆర్ లేదా సీబీఆర్‌టీ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష) పద్ధతితో నిర్వహించే ఛాన్స్ ఉందని దీనిపై చివరి నిర్ణయం కమిషన్ తీసుకుంటుందని పేర్కొంది. భారీగా దరఖాస్తులు రావడం వల్ల సీబీఆర్‌టీ విధానంలో సెషన్ల వారీగా పరీక్షలు నిర్వహించాల్సి వస్తుందని అంచనా వేసింది. అయితే ఒక్కరోజులోనే పరీక్ష పూర్తి చేసేందుకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఇక హాల్‌టికెట్లు జూన్ 1 నుంచి అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. అలాగే గ్రూప్–1 నియామకాలను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని టీజీపీఎస్సీ కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ఇక అక్టోబర్ 21 మెయిన్ పరీక్షలు ప్రారంభమవుతాయని చెప్పింది. దీంతో ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినవారికి ప్రిపరేషన్ కోసం సమయం దొరుకుతుంది. ప్రధాన పరీక్షలు మొత్తం 7 పేపర్లలో జరుగుతాయి. ప్రిలిమినరీ పరీక్షలో క్వాలిఫై అయిన వారిని జోన్లవారిగా పోస్టుల సంఖ్యకు అనుగుణంగా 1:50 నిష్పత్తిలో మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత రిజర్వ్‌డ్ వర్గాలవారీగా 1:50 నిష్పత్తిలో తీసుకుంటారు. అయితే రిజర్వ్‌డ్ వర్గాల్లో అభ్యర్థుల సంఖ్య తక్కువైనట్లైతే మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

# జీవన్ రెడ్డి "మాల్" మళ్ళీ ఓపెన్

**మొదటి పేజీ తరువాయి**

చెల్లించకపోవడంతో ఆయన షాపింగ్ మాల్ సీజ్ చేసిన షాపింగ్ మాల్ లో ఉన్న మాల్ ఖాళీ చేయించిన విషయం తెలిసిందే. తాజాగా అప్పుడు సీజ్ చేసిన మాల్స్ మళ్లీ తెరుచుకున్నాయి. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాల్ ను ఓపెన్ చేశారు. దీంతో అక్కడికి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకున్నారు. ఈనెల 16 న మాల్ సీజ్ చేసిన ఆర్టీసి అధికారులు అద్దె బకాయిలు చెల్లించలేదని మాల్ కు తాళం వేశారు. కాగా కోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో నేడు కోర్టు ఉత్తర్వులతో మాల్ సీజ్ తొలగించిన ఆర్టీసి అధికారులు. ఈ మేరకు కోర్టు నుంచి మంధ్యతర ఆదేశాలు జారి అయ్యాయి. ఆర్టీసీకి అద్దె బకాయి ఉన్న 2.52 కోట్ల రూపాయలను వారం రోజుల్లోగా చెల్లించాలని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు స్పష్టం చేశారు. వారం రోజుల్లో అద్దెబకాయి చెల్లించకుంటే మళ్లీ సీజ్ చేస్తామని స్పష్టం చేసిన ఆర్టీసీ అధికారులు.

# టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణ పనులను గాలికి వదిలేసింది ప్రభుత్వం



**మొదటి పేజీ తరువాయి**

అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తోందన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు హరీశ్ రావు. ఎక్కువ అంతస్తులు ఉంటే పేషెంట్లు ఇబ్బంది పడతారంటున్న మంత్రికి జైపూర్‌లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ సీఎం అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆస్పత్రి ఎందుకు కనిపించడం లేదు.? ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, వేగంగా టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలని డిమాండ్ చేశారు హరీశ్ రావు.

# తీన్మార్ మల్లన్నపై "బీఆర్ఎస్" తప్పుడు ప్రచారం

**మొదటి పేజీ తరువాయి**

తీవ్ర ప్రయత్నం చేశారని చెప్పారు. ఇప్పుడు పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నపై కూడా అలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఆదివాస బిడ్డనైన తనను మంత్రిగా చూసి కొంతమంది ఓర్చుకోలేకపోతున్నారని మంత్రి అన్నారు. మొదటి విడుతగా సన్న బియ్యానికి 500 రూపాయలు బోనస్ ప్రోత్సాహకంగా ప్రకటించామని దొడ్డు వడ్లను కొనమని ఏ ఒక్క సందర్భంలో అనలేదని స్పష్టం చేశారు. తినడానికి ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫస్ట్ తారీకు రాగానే అందరికీ జీతాలు ఇస్తున్నామని చెప్పారు. రైతుల సమస్యలు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని సీతక్క చెప్పారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కేసులో ట్విస్ట్

**మొదటి పేజీ తరువాయి**

వేసింది ధర్మాసనం. ఈడీ అరెస్ట్ చేసిన విధానం కేసులో కవిత పాత్ర గురించి దర్యాప్తు సంస్థ చెప్పిన విషయాలపై కవిత తరఫున న్యాయవాది కోర్టుకు వివరించారు. దీనికి సంబంధించి ఆదివారం సాయంత్రంలోపు కౌంటర్ కాపీని కవిత న్యాయవాదికి మెయిల్ ద్వారా ఇవ్వాలని ఈడీ, సీబీఐని హైకోర్టు ఆదేశించింది. సోమవారం రెండు కేసుల్లో కవిత తరఫున వాదనలు పూర్తి చేయాలని హైకోర్టు ధర్మాసనం సూచించింది. మంగళవారం ఈడీ, సీబీఐ వాదనలు వింటామన్నారు న్యాయమూర్తి. అనంతరం కవిత బెయిల్ పిటిషన్లపై విచారణను సోమవారానికి వాయిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. కాగా, సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై శనివారం నాడు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేస్తామని సీబీఐ తరఫు న్యాయవాది తెలిపారు.

# నిరుద్యోగ భారతంలో మరో అంకం

**మొదటి పేజీ తరువాయి**




మిగతా కాలేజీల్లో చదివిన వారి సంగతి ఎలా ఉంటుందో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. దేశంలో విద్యా సంస్థల్లో ఐఐటిలకు ప్రత్యేక స్థానం ఉంది. ఐఐటిల్లో చదివిన వారికి మంచి ఉద్యోగాలు, లక్షల్లో వేతనాలు ఉంటాయని వింటుంటాం. కానీ, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు వెలుగుచూస్తున్నాయి. దేశంలోని వివిధ ఐఐటిల్లో విద్యనభ్యసిం చిన విద్యార్థుల్లో ఈ ఏడాది దాదాపు 38 శాతం మందికి క్యాంపస్ ఉద్యోగాలు దక్కలేదు. దేశంలో 61 శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు దక్కలేదు. ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్సింగ్ సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా సేకరించిన సమాచారంలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. ఈ ఏడాది మొత్తం 23 ఐఐటి క్యాంపస్ ల్లో దాదాపు 8 వేల మంది అంటే 38శాతం మందికి ఐఐటి విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని తేలింది. 2024లో 21,500 మంది విద్యార్థులు ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, కేవలం 13,400 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. మిగతా వారు 38 శాతం ఇంకా కొలువుల కోసం అన్వేషిస్తున్నట్లు వెల్లడైంది. రెండేళ్ల క్రితం నాటితో పోలిస్తే ఈ పరిస్థితి దాదాపు రెట్టింపు అయినట్లు ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. పాత తొమ్మిది ఐఐటిల్లో ఈ ఏడాది 16,400 మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా, వారిలో 6,050 మందికి అంటే 37 శాతం మందికి ఇంకా ఉద్యోగాలు దక్కలేదు. కొత్త 14 ఐఐటిల్లో అయితే ఈ పరిస్థితి మరింత క్షీణించింది. 5,100 మంది ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, ఇంకా 2,040 మందికి కొలువులు రాలేదని తేలింది. గతేడాది ఖరగ్‌పూర్ ఐఐటిల్లో 33 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని ధీరజ్ సింగ్ పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల్లో సంక్షోభ పరిస్థితుల కారణంగా ఇంకా ఉద్యోగాలు రాని విద్యార్థులు ఒత్తిడి, ఆందోళన, నిస్సహాయతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఉద్యోగాలురాని విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావడం దేశంలోని అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో అనిశ్చిత స్థితిని సూచిస్తుంది. దాదాపు 61 శాతం పోస్ట్‌గ్రాడ్యుయేట్‌లు ఇప్పటికీ చోటు చేసుకోలేదు. ఇది ప్రధాన కళాశాలలు, యువ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ సంక్షోభం నెలకొందని ధీరజ్ సింగ్ తెలిపారు. ఐఐటి ఢిల్లీలో గత ఐదేళ్లలో 22 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కకపోగా, 2024కు వచ్చేసరికి 40 శాతం మందికి అదే పరిస్థితి ఎదురైంది. గత రెండేళ్లలో 600 మందికి ఉద్యోగాలు దక్కలేదు. 2022 నుంచి 2024 వరకు పాత తొమ్మిది ఐఐటిల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 1.2 రెట్లు పెరగ్గా, ఉద్యోగాలు సాధించనివారి సంఖ్య 2.1 రెట్లు పెరిగింది. అలాగే, నూతన ఐఐటిల్లో నమోదిత విద్యార్థుల సంఖ్య 1.3 రెట్లు పెరిగింది. కానీ ఉద్యోగాలు దక్కని విద్యార్థుల సంఖ్య కూడా 3.8 రెట్లు పెరిగింది. ఈ సంక్షోభం విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది ఆరుగురు ఐఐటి విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, అనేక మంది తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇది పాలకుల నిర్లక్ష్యం, దూరదృష్టి లోపంగా చూడాలి. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వడంలో మనం ఎందుకు విఫలం అవుతున్నామో అధ్యయనం చేయాలి. అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలి.

# మల్లారెడ్డిని వెంటాడుతున్న "భూ అక్రమ" వివాదాలు

**మొదటి పేజీ తరువాయి**

వెలుగుచూస్తున్నాయి. ఇటీవల మైసమ్మగూడలో తన కళాశాలకు వేసిన రోడ్డును అక్రమ నిర్మాణం అంటూ హెచ్ఎండిఏ అధికారులు కూల్చివేతలు చేపట్టగా, మొన్న దుండిగల్ లో తన స్వయానా అల్లుడు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి చెందిన కాలేజ్ లో ఎఫ్టీఎల్ లో నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. నిన్నటికి నిన్న సుచిత్ర లో భూ వివాదంలో ఏకంగా మాజీ మల్లారెడ్డి తో పాటుగా ఆయన అల్లుడు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ల పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

**ఎఫ్టీఎల్ లో ప్రహరీ కూల్చివేత**

మేడ్చల్ జిల్లా, శామీర్పేట్ మండలం, బొమ్మ రాసి పేట పెద్ద చెరువులో ఎఫ్ టిఎల్ లో నిర్మించిన ప్రహరీ గోడను కూచవేశారు. ఈ గ్రామంలో సర్వే నెంబర్ సర్వేనెంబర్ 315, 407, 48 లలో మాజీ మంత్రి మల్లారెడ్డి కి ఆరు ఎకరాలు భూమి ఉంది.కాగా చెరువు ఎఫ్ టిఎల్ లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటూ మల్లారెడ్డిపై ఫిర్యాదులు అందాయి. జెసీబీల సాయంతో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చెరువులో నిర్మించిన రక్షణ గోడలను కూల్చివేశారు. పెద్ద చెరువును అక్రమించి నిర్మించిన మరికొన్ని నిర్మాణాలను కూడా అధికారులు కూల్చేశారు.

**వెంటాడుతున్న భూ వివాదాలు**

కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామంలోని సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82, 83 లో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఇతరుల మధ్య భూ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. అయితే మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి మాత్రం రెండున్నర ఎకరాల భూమి తమదేనని వాదిస్తున్నారు. 1.11 ఎకరాల భూమి తమదని మరో 15 మంది చెబుతున్నారు. నాలుగు రోజుల క్రితం సర్వే నెం.82 లోని స్థలంలో మల్లారెడ్డి, ఆయన అల్లుడు, మరో 15 మంది మధ్య వాగ్వాదం జరిగింది. ఒక్కొక్కరు 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశారని 15 మంది పేర్కొనగా, కోర్టు కూడా తమకు అనుకూలంగా తీర్పునిచ్చింది. అయితే ఈ స్థలంపై కోర్టు ఉత్తర్వులు ఉన్నందున ఆ స్థలంలో ఎలాంటి గొడవలు జరగవద్దని పోలీసులు ఇరువర్గాలకు సూచించారు. అయితే మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని 15 మంది సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భూ వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ విషయమై బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మల్లారెడ్డి బాధితులు సమావేశం నిర్వహించారు. మల్లారెడ్డిపై మరోసారి బాధితులు సంచలన ఆరోపణలు చేశారు. పూలు, పాలు అమ్మడమే కాదు మల్లారెడ్డి భూకబ్జాలు కూడా చేస్తున్నాడని, మల్లారెడ్డి పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 82 లో ఎకరాకు 29 గుంటల కంటే ఎక్కువగా ఉంటే మీకు సారీ చెప్పి రాజకీయాల నుంచి తప్పుకుంటానని అయితే ఆయన ఆదివారం దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించిన సర్వేలో మల్లారెడ్డికి చెందిన ఎకరం 29 గుంటలతో పాటు మల్లారెడ్డి కి చెందిన 33 గుంటలను చేర్చారని తెలిపారు.

# "హెూటల్లల్లో" ఫుడ్ బాగోలేకపోతే ఇలా పిర్యాదు చేయొచ్చు

**మొదటి పేజీ తరువాయి**

తాగడం, రాత్రి డిన్నర్ లాంటివి చేస్తారు. ఇంటికి పార్సిల్స్ తీసుకెళుతుంటారు. మరి అలాంటి హెూటల్స్ లో ఫుడ్ బాగోలేకపోతే ఏం చేయాలి, ఎవరికి కంప్లయింట్ చేయాలి అనేది చాలా మందికి తెలియదు. ఆ విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. గ్రేటర్ హైదరాబాద్ లోని హెూటల్స్ లో మీరు తినే ఫుడ్ బాగోలేకపోతే %+ఎవీజ% నెంబర్ 040 21111111 నెంబర్ కు కాల్ చేసి కంప్లయింట్ చేయొచ్చు. 24 గంటల్లో యాక్షన్ తీసుకుంటారు. అంతే కాకుండా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూా×%) టోల్ ఫ్రీ నెంబర్ 1800112100 కు కాల్ చేసి కంప్లయింట్ చేయొచ్చు. ఈ నెంబర్లు 24 గంటలూ పని చేస్తాయి. మీరు కంప్లయింట్ చేసిన 24 గంటల్లోనే చర్యలు తీసుకోవటం జరుగుతుంది. మీరు హెూటల్ లో తిన్నా లేక పార్సిల్ తీసుకెళ్లినా సరే ఎలాంటి అనుమానం వచ్చినా కంప్లయింట్ చేయొచ్చు ఆయా హెూటల్స్ పై కొన్ని రోజులుగా హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా పెద్ద పెద్ద హెూటల్స్ నుంచి చిన్న హెూటల్స్ వరకు అన్నింటిలోనూ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పెద్ద హెూటల్స్ లోనూ నాణ్యత లేని, తేదీ ముగిసిన ఆహార పదార్థాలు, వారాలు తరబడి నిల్వ చేసిన పదార్థాలతో తయారు చేస్తున్న ఫుడ్ ను కస్టమర్లకు సర్వ్ చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో సిటీ జనం తమ ఆరోగ్యాలపై ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఆయా హెూటల్స్ లో మీరు ఫుడ్ తినే సమయంలో ఏదైనా సమస్య వస్తే వెంటనే పైన తెలిపిన నెంబర్లకు కాల్ చేసి కంప్లయింట్ చేయండి.

# ఇంజినీరింగ్ లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**మొదటి పేజీ తరువాయి**

ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ఏడాది మొత్తం మూడు విడతల్లో ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ జరగనుంది. జూన్ 30 నుంచి ఫస్ట్ ఫేజ్ వెబ్ ఆప్షన్లకు ఛాన్స్ కల్పించారు. జులై 12న తొలి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు ఉంటుందని అధికారులు తెలిపారు.

ఇక రెండో విడత కౌన్సెలింగ్ జులై 19వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. మూడో విడత జూలై 30వ తేదీ నుంచి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. జులై 24వ తేదీన ఇంజినీరింగ్ రెండో విడత సీట్ల కేటాయింపు ఉండగా,ఆగస్టు 5వ తేదీన తుది విడత ఇంజినీరింగ్ సీట్లను కేటాయిస్తారు. స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి ఆగస్టు 17వ తేదీన మార్గదర్శకాలను విడుదల చేస్తారు. విద్యార్థులు రిపోర్టింగ్ చేసే సంఖ్యను బట్టి మిగిలే సీట్ల విషయంలో క్లారిటీ వస్తుంది. త్వరలోనే అగ్రికల్చర్ మరియు ఫార్మసీ స్ట్రీమ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ కూడా విడుదలయ్యే అవకాశం ఉంది. %ష్ట్రజూం://ఢుజూఎజ్.ంఎష్ట్రవ.ఖఎ.ఱఅ%/ వెబ్ సైట్ లోకి వెళ్లి వెబ్ ఆప్షన్ల ప్రాసెస్ ను పూర్తి చేసుకోవచ్చు.

%ఖూ జూూాజజు% ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ 2024– ముఖ్య తేదీలు

- లి జూన్ 27, 2024 – ఇంజినీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం.
- లి జూన్ 30, 2024 – ఫస్ట్ ఫేజ్ వెబ్ ఆప్షన్లు.
- లి జులై 12, 2024 – ఫస్ట్ ఫేజ్ ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు.
- లి జులై 19, 2024 – ఇంజినీరింగ్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ ప్రారంభం.
- లి జులై 24, 2024 – సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు
- లి జులై 30, 2024 – ఇంజినీరింగ్ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్.
- లి ఆగస్టు 5, 2024 – ఇంజినీరింగ్ తుది విడత సీట్ల కేటాయింపు.
- లి ఆగస్టు 17, 2024 – స్పాట్ అడ్మిషన్లకు గైడ్ లైన్స్ విడుదల
- లి అధికారిక వెబ్ సైట్ – %ష్ట్రజూం://ఢుజూఎజ్.ంఎష్ట్రవ.ఖఎ.ఱఅ/

%ఈసారి తెలంగాణ ఈఏపీసెట్ పరీక్షలో చూస్తే అగ్రికల్చర్, ఫార్మ విభాగాలకు 91633 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 91.24 శాతం మంది పరీక్ష రాశారు. కాగా ఇంజినీరింగ్ విభాగంలో 2 లక్షల 40వేల 618 మంది పరీక్ష రాశారు. ఈసారి మొత్తం 3 లక్షల 32 వేల 251 మంది విద్యార్థులు ఎగ్జామ్స్ రాశారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో పురుషులు 88.25 శాతం ఉత్తీర్ణత సాధించగా, మహిళలు 90.18 శాతం క్వాలిఫై అయ్యారు. మొత్తం 89.66 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక ఇంజనీరింగ్ స్ట్రీమ్ లో అబ్బాయిలు 74.38 శాతం క్వాలిఫై అయ్యారు, అలాగే అమ్మాయిలు 75.85 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 89.66 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# యాదాద్రి భక్తులకు ఆన్లైన్ సేవలు

## దర్శనం, ఆర్జిత సేవలు ఇకపై ఆన్‌లైన్ ద్వారా పొందుటకు వెసులుబాటు



యాదాద్రి, మే 24 (తీన్మార్ న్యూస్): యాదాద్రి భక్తులకు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఉన్నతాధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. స్వామి వారి దర్శనంతోపాటు ఆర్జిత సేవలు ఇకపై ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని భక్తులకు తెలిపారు. స్వామి వారిని దర్శించుకొనేందుకు నిత్యం లక్షలాది మంది భక్తులు యాదాద్రికి తరలి వస్తున్నారని ఈ నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు దేవస్థానం ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఆ క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం తీసుకు వచ్చిన సౌకర్యాలన్నీ యాదాద్రిలో తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అందులోభాగంగానే ఆన్‌లైన్ సేవలు తీసుకు వచ్చామని వివరించారు. ఆన్‌లైన్‌లో yadadritemple.telangana.gov.in . వెబ్‌సైట్‌లోకి వెళ్లి.. టికెట్లు బుక్ చేసుకోవచ్చని భక్తులకు సూచించారు. ఇక ఇదే వెబ్‌సైట్ నుంచి ఈ హుండీకి విరాళాలు ఇవ్వ వచ్చునని భక్తులకు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా గంట ముందు స్వామి వారి దర్శనం, పూజ కైంకర్యాలకు బుక్ చేసుకో వచ్చని యాదాద్రి దేవస్థానం ఉన్నతాధికారులు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత మహిమాన్విత పుణ్య క్షేత్రాలు చాలానే ఉన్నాయి. వాటిలో యాదాద్రి ఒకటి. యాదగిరిగుట్టలో కొలువు తీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి భక్తుల కోరిన కోరికలు తీరుస్తాడని ప్రజలు బలంగా నమ్ముతారు. మరోవైపు ఆ ఆలయాన్ని పునర్నిర్మాణం చేశారు. ఆ క్రమంలో యాదగిరిగట్టు కాస్తా యాదాద్రిగా మారింది. తిరుమల తరహాలోనే యాదాద్రిలో ఆలయ నిర్మాణం చేపట్టారు. దీంతో మాఢ వీధులు, స్వామి వారి పూజా కైంకర్యాలు, ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు, ప్రసాదాలతో యాదాద్రి.. తెలంగాణ తిరుమలగా రూపుదిద్దుకొంది. ఇంకోవైపు వీఐపీ, వీవీఐపీలు, సిఫార్సులపై వచ్చే భక్తులకు రూ.300 టికెట్ ద్వారా బ్రేక్ దర్శనం కల్పిస్తున్నారు. రూ. 150 చెల్లించి శీఘ్ర దర్శనం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉంది. కానీ అన్ని సేవలను ఇకపై ఆన్‌లైన్ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు యాదాద్రి దేవస్థానం ఉన్నతాధికారులు తెలిపారు.

# ఆర్టీసీ కొత్త లోగో షేర్ తో బీఆర్ఎస్ నేతలపై కేసులు

**మొదటి పేజీ తరువాయి**

కేటీఆర్ సీరియస్‌గా స్పందించారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా డీజీపీ రవిగుప్తా, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్నవారిపై కేసులు ఎందుకు పెట్టలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఆర్టీసీ కొత్త లోగో అంటూ ప్రచారం చేసిన టీవీ చానల్స్, పత్రికలపై కేసులు ఎందుకు పెట్టలేదని అడిగారు. రాజకీయ పెద్దల మాటలు విని వేధిస్తే మిమ్మల్ని కూడా కోర్టుకు లాగుతామని కేటీఆర్ హెచ్చరించారు. నా బంధువుకు రూ.10వేల కోట్ల కొవిడ్ కాంట్రాక్టు వచ్చిందని సీఎం ఆరోపించారు. సచివాలయం కింద నిజాం నగలు తవ్వకున్నట్లు కథ అల్లారు. కేంద్ర హెూంమంత్రి నకిలీ వీడియోను రేవంత్‌రెడ్డి ప్రచారం చేశారు. ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను పోస్టు చేశారు. నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైలులో ఎందుకు పెట్టరు? అని కేటీఆర్ ప్రశ్నించారు. మరోవైపు టీజీఎస్‌ఆర్టీసీ కొత్త లోగో విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై గురువారం ఆ సంస్థ ఎండీ సజ్జనార్ స్పందించారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని తెలిపారు. అధికారికంగా ఇప్పటి వరకు సంస్థ విడుదల చేయలేదని పేర్కొన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ కొత్త లోగో అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న లోగో నకిలీదని స్పష్టం చేశారు. దీంతో సంస్థకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. కొత్త లోగోను సంస్థ రూపొందిస్తోందని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఇంకా ఫైనల్ చేయలేదని వివరించారు. ఈ అంశంపై కూడా కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఆర్టీసీ కొత్త లోగో అని చూపుతున్న వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. రాజకీయ పెద్దల మాటలు విని సామాన్యులను వేధిస్తే కోర్టుకు లాగుతామని హెచ్చరించారు. టీజీఎస్‌ఆర్టీసీ లోగో అని వాట్సాప్ గ్రూప్‌లో కాంగ్రెస్ వారే షేర్ చేసి.. ఆ తర్వాత అక్రమ కేసులు పెట్టేది వారేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఇలా ఉందని ఎద్దేవా చేశారు. ఈ లోగో ను షేర్ చేసిన తమ నేతలపై ఎందుకు కేసులు పెడుతున్నారంటూ నిలదీశారు.

# ఈ నెల 27న ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్

హైదరాబాద్, మే 24 (తీన్మార్ న్యూస్): వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27న శాసనమండలి ఉపఎన్నికకు జరిగే పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి చందన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరుగా ఉండి ప్రైవేటు యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను యాజమాన్యాలు ఆరోజు వారి ఉద్యోగులకు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం కానీ, లేదా వారు పని చేసే షిఫ్ట్ లను సవరించడం లేదా పనివేళల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక ఈ నెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతున్నదని, ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# అవినీతి ఆరోపణలతో ఆరుగురిపై వేటు

**మొదటి పేజీ తరువాయి**

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి, ఆక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుంటోంది. ఇటీవల ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర్ రావును అరెస్టు చేయడం కలకలం రేపిన సంగతి తెలిసిందే.. అంతకుముందు ఫోన్ల ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన ప్రణీత్ రావును అరెస్టు చేసిన విషయం తెలిసిందే అదే కేసులో పోలీసు అధికారులు భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావు అరెస్టయి జైల్లో ఉన్నారు. ఎస్ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కు రెడ్ కర్నార్ నోటీసులు జారీ కాబోతున్నాయి. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్ కేసును తారుమారు చేసేందుకు యత్నించిన పంజాగుట్ట సీఐ దుర్గారావుపై సర్కారు సస్పెన్షన్ వేటు వేసింది. ఈ వ్యవహారాన్ని లోతుగా పరిశీలించి సంచలన నిర్ణయం తీసుకున్నది. ఠాణా మొత్తాన్ని ట్రాన్స్ ఫర్ చేయడం కలకలం రేపింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# సమస్యల పరిష్కారం ఎప్పుడు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం... ఏపీ, తెలంగాణగా విడిపోయి వచ్చే నెల రెండో తేదీకి పదేళ్లు అవుతుంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందింది. ఏపీ విభజిత భాగంగా మారింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీని ఆహ్వానించి సత్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఏపీలో ఆపద్ధర్మ ప్రభుత్వం ఉంది కాబట్టి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే మామూలుగానే జూన్ 2ను ఏప ప్రభుత్వాలు రాష్ట్ర అవతరణ దినోత్సవంగా చేయడం లేదు. కాబట్టి ఏపీ వైపు నుంచి జూన్ 2వ తేదీకి ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి జూన్ 2వతేదీకి పదేళ్లు పూర్తవుతున్నా ఇప్పటికీ అనేక సమస్యలు పరిష్కారం కాలేదు. హైదరాబాద్‌తో సహా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. రాష్ట్ర విభజన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఆస్తుల విభజన, విద్యుత్ బిల్లుల బకాయిలు వంటి అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తుది పరిష్కారం కోసం వేచి చూస్తున్న సమస్యల్లో ఉద్యోగుల బదిలీ అంశం ఇప్పటికీ తేలలేదు. ఏపీకి కేటాయించిన 144మంది తెలంగాణ ఉద్యోగులు ఇంకా అక్కడే పనిచేస్తున్నారు. వారు తమను తెలంగాణకు పంపాలని కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ ఆధీనంలోని రోడ్డు రవాణా సంస్థ ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఒక కొలిక్కి రాలేదు. రాజధాని నగరమైన హైదరాబాద్‌లో ఉన్న ఆర్టీసీ ఆస్తుల్లో వాటా కావాలని ఏపీ కోరిందని, దానికి టీఎస్ఆర్టీసీ నిరాకరించింది. హైదరాబాద్ నగరంలోని ఆర్టీసీ ఆస్తులు తెలంగాణకు చెందినవేనని . తెలంగాణ గడ్డపై ఉన్న ఆస్తుల్లో ఏపీకి వాటా ఎలా ఇస్తారని తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం హైదరాబాద్ రాజధాని నగరం పూర్తిగా తెలంగాణకు చెందుతుంది. కానీ పదేళ్ల పాటు ఉమ్మడిగా ఉంటుంది. పదేళ్ల తర్వాత పూర్తిగా తెలంగాణ రాజధాని. అధికారిక వర్గాల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య చట్టంలోని షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో జాబితా చేసిన వివిధ సంస్థలు, కార్పొరేషన్ల విభజన, అనేక అంశాలపై ఇంకా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇంకా పూర్తి కాలేదు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 89 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు తొమ్మిదో షెడ్యూల్‌లో జాబితా చేశారు. చట్టంలోని 10వ షెడ్యూల్‌లో ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఏపీ ఫారెస్ట్ అకాడమీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ,ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి 107 శిక్షణా సంస్థలు ఉన్నాయి. రిటైర్డ్ బ్యూరోక్రాట్ షీలా భిడే నేతృత్వంలోని నిపుణుల కమిటీ షెడ్యూల్ 9,10 షెడ్యూల్ సంస్థల విభజనపై సిఫార్సులు చేసినప్పటికీ, ఈ అంశం అపరిష్కృతంగానే ఉంది. విభజన తర్వాత విద్యుత్ సరఫరాకు సంబంధించి బకాయిల చెల్లింపు విషయంలో కూడా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు ముందుకు సాగలేదు. 2014వ సంవత్సరం జూన్ 2వతేదీ నుంచి 10 సంవత్సరాల కాలానికి హైదరాబాద్ రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా చేశారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం హైదరాబాద్ ఈ ఏడాది జూన్ 2వతేదీ నుంచి తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుంది. రాష్ట్ర విభజన సమస్యలపై మే 15వతేదీన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లపాటు ఇచ్చిన హైదరాబాద్‌లోని లేక్‌వ్యూ ప్రభుత్వ అతిథి గృహం వంటి భవనాలను జూన్ 2వతేదీ తర్వాత స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఏపీ అభ్యంతరం చెప్పడానికి కూడా ఏమీ లేదు. ఈ ఏడాది మార్చి నెలలో కేంద్రం రెండు రాష్ట్రాలకు భూ కేటాయింపులు చేయడంతో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌పై వివాదం సద్దుమణిగింది. విభజన చట్టం ఆధారంగా 58:42 ప్రకారం రెండు రాష్ట్రాలు భవన్ ఆస్తులు పంచుకున్నాయి. అశోకా రోడ్డుతో పాటు శ్రీమంత్ మాధవరావు సింధియా మార్గ్ లో కలిపి రెండు రాష్ట్రాలకు ఉమ్మడిగా 19.733 ఎకరాల భూమి ఉంది. అశోకా రోడ్డులోని 8. 726 ఎకరాల్లో ఏపీ-తెలంగాణ భవన్ ఉంది. ఉమ్మడి భవన్ లో ఏపీ వాటా 4.3885 ఎకరాలు (విలువ రూ.1,703.6 కోట్లు), తెలంగాణ వాటా 4.3375 ఎకరాలు (రూ.1,694.4 కోట్లు)గా ఉంది. 0.511 ఎకరాల రోడ్డులో రెండు రాష్ట్రాలకు చెరో 0.2555 ఎకరాలు (రూ.160 కోట్లు) ఉంది. ప్రస్తుతం తెలంగాణ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.082 ఎకరాలు (రూ.1,614.40 కోట్లు), నర్సింగ్ హాస్టల్ 3. 367 ఎకరాలు (రూ.1,318 కోట్లు) ఉంది. ఏపీ కింద ఉన్న శబరి బ్లాక్ 4.133 ఎకరాలు (రూ.1,623.60 కోట్లు), పటౌడీ హౌస్ లోని 7.640 ఎకరాలు (రూ.2,394 కోట్లు) ఉంది. శ్రీమంత్ మాధవరావు సింధియా మార్గ్ లో 7.640 ఎకరాల విస్తీర్ణంలోని పటౌడీ హౌస్ వేరుగా ఉంది.తెలంగాణ ఆవిర్భవించి పదేళ్లు అవుతున్నందున తెలుగు రాష్ట్రాలు సామరస్య పూర్వకంగా చర్చించుకొని విభజన వివాదాలను పరిష్కరించుకోవాలన్న అభిప్రాయం వినిపిస్తోంది. కానీ రాజకీయ కారణాల వల్ల.. సమస్యలకు పరిష్కారం లభించడంలేదు. అసలు చర్చలే జరగడం లేదు. కేంద్రం పట్టించుకోవడం లేదు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

### జిల్లాలో 2రోజు మున్నూరు కాపుల చైతన్య యాత్ర - మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్



ములుగు, మే 24 (తీన్మార్ న్యూస్): పట్టబద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. జిల్లాలో రెండవ రోజు శుక్రవారం మున్నూరు కాపుల చైతన్య యాత్ర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్, జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట్, తాడ్వాయి మండలాల్లో మండల, గ్రామ కమిటీల సహకారంతో కొనసాగింది. జిల్లాలో సమ్మక్క సారలమ్మ అమ్మవారి లను దర్శించుకొని ప్రారంభించారు. భద్రాచలం తర్వాత ములుగు జిల్లాను చైతన్య యాత్ర రెండవ జిల్లా యాత్ర విజయవంతంగా పూర్తిచేసిన 9 మండలాల అధ్యక్షులు గ్రామ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కుండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జిల్లా తెలంగాణలో ఉన్న ప్రజలు అమ్మవార్లను దర్శించుకొని సమ్మక్క సారలమ్మదేవాలయం దగ్గర మున్నూరు కాపు నిత్యాన సత్రం నిర్మాణం చేయాలని చాలా రోజుల నుండి అనుకుంటున్నాము కానీ కమ్యూనిటీ ఐక్యత చేయుటకు, జిల్లాలు, మండలాలు, గ్రామాలు కాపులను స్థానిక ఎన్నికల్లో గెలిపించడం కోసం పని చేయడం జరుగుతుందన్నారు. ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు అశోక్ పటేల్ నిర్మాణం కొరకు భూమిని వారు కొని డొనేట్ చేయడానికి ముందుకు వచ్చినారనీ, త్వరలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో వేములవాడ నిత్యాన్న సత్రం తరహాలోని మేడారంలో కూడా రూము దాతలు చాలామంది సత్రం నిర్మాణం చేయాలని అందరు కోరుచున్నారన్నారు. తప్పకుండా భూమి కొనుగోలు చేసిన తర్వాత ఒక కమిటీ ట్రస్ట్ ఏర్పాటు చేసి మంచి రోజు చూసుకొని భూమి పూజ చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంతం ఉన్న జిల్లా కాబట్టి ఎక్కడ అవకాశం ఉన్న జడ్పిటిసి గాని, ఎంపిటిసి గాని, సర్పంచ్ గాని, వార్డ్ మెంబర్, మున్సిపల్ ఉన్నట్టయితే కౌన్సిలర్లు మన మున్నూరు కాపులను ఎక్కువ సంఖ్యలో గెలిపించుకోవాలని తెలిపారు. ములుగు జిల్లా అధ్యక్షుడికి పిట్టల మధుసూదన్ పటేల్ ఇప్పుడు ఉన్న గ్రామ సంఘాలు అనుబంధంగా మహిళా సంఘం, రైతు సంఘం, యూత్ సంఘం ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగినదన్నారు. చైతన్యయాత్రలో చాలామంది రైతు కూలీలుగా వ్యవసాయము చేసుకోవడం జరుగుతున్నదనీ వారి పిల్లలకు మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కానీ ఏదైనా వ్యాపారం చేసుకోవడం కొరకు కార్పొరేషన్ ఫండ్ స్ నుండి ఆర్థిక సహాయం చేయాలని రైతులకు ట్రాక్టర్స్, కానీ హార్వెస్టర్స్ కానీ పనిముట్లు గాని అందివ్వాలని చాలామంది రైతులు కోరారన్నారు. తప్పకుండా తెలంగాణలో ఉన్న రైతులందరికీ విద్యాపరంగా చదువుకుంటున్న బాల బాలికలకు ప్రతి జిల్లా కేంద్రంలో హాస్టల్ భవనాలు కమ్యూనిటీ భవనాలు నిర్వాణము చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కి కార్పొరేషన్ విధివిధానాలు వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగినదన్నారు.శనివారం నల్గొండ జిల్లా సూర్యపేట ప్రెస్ మీట్ పెట్టి మున్నూరు కాపు చైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించడం జరుగుననీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న మున్నూరు కాపు పట్టభద్రులు, కుల బాంధవులు పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న కి 27 నాడు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తిన్మార్ మల్లనను గెలిపించాలని రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల కమిటీ, గ్రామ సంఘాలు అందరూ కోరడం జరుగుతుందన్నారు. జంగాలపల్లి సమీపంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడువాయి, గోవిందరావుపేట్ వెంకటాపూర్, ములుగు మండలాల అధ్యక్షులు కందుకూరి సమ్మయ్య పటేల్, అనిశెట్టి రామకృష్ణ పటేల్, మిల్కురి ఐలయ్య పటేల్, చింత నిప్పుల బిక్షపతి పటేల్, యాదగిరి పటేల్, జెట్టి సోమయ్య పటేల్, కోటి పటేల్, గందె శీను పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# హద్దు మీరుతున్న ఆర్ఎంపీల వైద్యం

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు
- ఆర్ఎంపీలనే నమ్ముకుని నడుస్తున్న ప్రయివేటు ఆసుపత్రులు
- వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలంలో విచ్చలవిడిగా వైద్యం
- అర్హతలేకున్నా వైద్యం.. ధనార్జనే ధ్యేయం
- అనుమతుల్లేకుండా హాస్పిటల్స్ నిర్వహణ
- ఇష్టారాజ్యంగా మెడికల్ షాపులు, రక్త పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ప్రథమ చికిత్స చేయాల్సింది పోయి ఎంబీబీఎస్ స్థాయిలో సొంత వైద్యం
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీ
- టెస్టుల పేరిట అందిన కాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు
- అర్హతలేని దవాఖానలపై చర్యలకు శూన్యం
- నిబంధనలకు విరుద్ధంగా వైద్యం




దేవరకద్ర ప్రతినిధి, మే 24(తీన్మార్ న్యూస్): కేవలం ప్రథమ చికిత్స చేయాల్సిన ఈ వైద్యులు అర్హతకు మించి వైద్యం అందిస్తున్నారు. ఎంబీబీఎస్ వైద్యుడికి ఏమాత్రం తీసిపోకుండా హాస్పిటల్స్ ఏర్పాటు చేసి మరీ చికిత్స అందిస్తున్నారు.ఆ పరీక్షలు, ఈ పరీక్షలంటూ అందినకాడికి దండుకుంటున్నట్లు తెలుస్తుంది. దవాఖానల్లో బెడ్లు ఏర్పాటు చేసి మరీ సైన్‌లు ఎక్కిస్తున్నారు. పైగా మెడికల్ షాపులు కూడా ఏర్పాటు చేసుకున్నారు. రోగ నిర్ధారణ కేంద్రాలను పెట్టుకొని రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అర్హత లేకున్నా నిబంధనలు ఉల్లంఘించి తమకు తెలిసిన వైద్యాన్ని అందిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నార ఈ శంకర్ దాదా ఆర్ఎంపీలు. వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రయివేటు ఆసుపత్రులు వైద్య, ఆరోగ్యశాఖలోని అధికారుల అండదండలతో ఏకంగా శస్త్ర చికిత్సలను కూడా చేసేస్తున్నారని మండలం ప్రజలు ఆరోపణలు. వచ్చిరాని జ్ఞానంతో ఆర్ఎంపీలు చేస్తున్న పెద్దస్థాయి వైద్యం అనేకసార్లు వికటిస్తోంది.ఫలితంగా ఎంతో మంది రోగులు ప్రాణాలు పోతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. వ్యాధి, జ్వరం ఆరంభ దశలో వచ్చిరాని వైద్యంతో కాలయాపన చేస్తున్న ఆర్ఎంపీలు రోగి పరిస్థితి విషమించగానే



తమ చేతులకు మట్టి అంటకుండా పెద్దాసుపత్రులకు పంపుతున్నారు. విషజ్వరాలు విజృంభిస్తున్న, ప్రమాదకరమైన డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి పరీక్షలు చేయడమే కాకుండా వైద్యం కూడా అందిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు ఎంబీబీఎస్ స్థాయి వైద్యులు చేయాల్సిన వైద్యం అందిస్తున్నా వనపర్తి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నెలనెలా మామూళ్లు తీసుకుంటున్న వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఆర్ఎంపీలు నడిపే పెద్దాసుపత్రులపై కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



### ఆర్ఎంపీలనే నమ్ముకుని నడుస్తున్న ప్రయివేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు, మెడికల్ షాపులు

వనపర్తి జిల్లాలో ఆర్ఎంపీలను నమ్ముకుని పలు ప్రయివేటు/కార్పోరేటు ఆసుపత్రులు నడుస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని ప్రయివేటు ఆసుపత్రుల వైద్యులు కమిషన్లు ఇచ్చి మరి ఆర్ఎంపీలు తమ ఆసుపత్రులకే పేషెంట్లను రెఫర్ చేసేలా వ్యవహారం నడిపిస్తున్నారు. డాక్టర్లు రాసిన చిట్టీ ఆధారంగా ల్యాబ్ టెస్టులు చేయాల్సిన ల్యాబ్ నిర్వహకులు ఆర్ఎంపీలు రెఫర్ చేసినా టెస్టులు చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పలు డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లు ఆర్ఎంపీలు పంపే రోగులపై ఆధారపడే కొనసాగుతున్నాయన్న విమర్శలు లేకపోలేదు. ఆర్ఎంపీల బాగోతాలు తెలిసినా వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మామూళ్లు తీసుకుని చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని చాలా వరకు ప్రయివేటు ఆసుపత్రులు ఆర్ఎంపీలు రెఫర్ చేస్తున్న పేషెంట్లతోనే నడుస్తున్నాయంటే వైద్యవ్యాపారం ఆర్ఎంపీల చేతిలో ఏస్థాయిలో కేంద్రీకృతమై ఉందో అర్థం చేసుకోవచ్చు మండలం ప్రజలు, ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అర్హతలేని వారిపై చర్యలు శూన్యం

రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం అడపాదడపగానే తనిఖీలు చేసన్తా సరిపెడుతున్నారు. క్రమం తప్పకుండా తనిఖీలు చేపడితేనే నకిలీ వైద్యుల ఆగడాలకు ప్రారంభంలోనే అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వైద్య అధికారుల తీరు కనిపిస్తోంది. ఆత్మకూర్ మండలంలో ఆసుపత్రిలో ఆర్ఎంపీలు వైద్య సేవలు అందిస్తున్న విషయం అధికారులకు తెలిసినా ఇన్నాళ్లు ఎందుకు మౌనంగా ఉండిపోయారో? అర్థం కావడం లేదంటున్నారు. ఆత్మకూర్ మండలం కేంద్రాలలోనూ పలు ఆసుపత్రులకు అనుమతులు లేకుండానే కొనసాగుతున్నట్లు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా దాడులు చేపడితే మరిన్ని ఆసుపత్రుల నకిలీ వైద్యం గుట్టురట్టయ్యే అవకాశం ఉందని ఆరోపణలు.

### గల్లీగల్లీకో ఆర్ఎంపీ

ఏదైనా ప్రైవేట్ ఆసుపత్రిలో కొంత కాలం పని చేసిన అనుభవం ఉంటే చాలు ఆర్ఎంపీలుగా అవతారమెత్తి వైద్యం చేస్తామంటూ వైద్యులుగా చెలామణి అవుతున్నారు. కిరాణా కొట్టులా మాదిరిగా గల్లీగల్లీకో ఆర్ఎంపీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నారు. అసలు ఆర్ఎంపీలు రోగులకు ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేసి ఆ తర్వాత అర్హత కలిగిన వైద్యుల వద్దకు రెఫర్ చేయాల్సి ఉంటుంది. కాని అడ్డగోలుగా వైద్యం చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఆపరేషన్లు చేస్తున్న దాఖలాలు కూడా వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే వచ్చిరాని వైద్యం చేసిన కొంతమంది ఆర్ఎంపీ వైద్యులపై కేసులు నమోదు కావడంతో జైలుకు వెళ్లిన సందర్భాలున్నాయి. శంకర్‌దాదాలుగా రెచ్చిపోతూ అమాయక జనం ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఏదైనా జరుగకూడని సంఘటన జరిగితేనే అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో వారు హడావుడి చేయడం, ఆ తర్వాత అంతా మాములుగా మారిపోతుంది. పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే, దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్,లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్దారణ పరీక్షలు చేసేస్తున్నారు.



# ములుగు జిల్లాలో 144 సెక్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, మే 24 (తీన్మార్ న్యూస్): వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ములుగు జిల్లా పరిదిలో శాంతి కాపాడటం కోసం మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను నివారించడానికి, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం కోసం, వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల దృష్ట్యా 25.05.2024 సాయంత్రం 4.00 గంటల నుండి 27.05.2024 సాయంత్రం 4.00 గంటల వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఐదుగురు (5) కంటే ఎక్కువ మంది వ్యక్తుల సమావేశాన్ని నిషేధించడం జరిగిందని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్న సమయంలో చట్టవిరుద్ధమైన సమావేశాలపై పూర్తి నిషేధం మరియు బహిరంగ సభల నిర్వహణపై నిషేధం ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను



ఎవరైనా ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.

# తీన్మార్ మల్లన్న విజయానికి అందరూ కృషి చేయాలి

### - గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి

గరిడేపల్లి, మే 24(తీన్మార్ న్యూస్): ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న విజయానికి అందరూ కృషి చేయాలని గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి కార్యకర్తలను కోరినారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ను ప్రతి ఓటరు ఇంటికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా వెళ్లి ఓటర్ను అభ్యర్థించాలని కోరారు. ప్రతి ఓటరుకు కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ఈనెల 27వ తారీకు రోజు జరిగే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో బ్యాలెట్ పేపర్ పై క్రమ సంఖ్య 2 తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా అభ్యర్థించాలని




కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ కమిటీల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, మండల కమిటీ పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ప్రాధాన్యతకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం

### - హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అల్వాల కార్తీక్

వరంగల్, మే 24 (తీన్మార్ న్యూస్): శుక్రవారం 11వ డివిజన్ లో ఉన్న వరంగల్ రివిజనల్ లైబ్రరీలో ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. విద్యార్థి నిరుద్యోగుల ఉద్యమకారులను అందర్నీ కూడా ఈసారి తీన్మార్ మల్లన్న ఓటు వేసి చట్టసభలకు పంపాలని ప్రశ్నించే గొంతు నిరుద్యోగుల పట్ల అవగాహన కలిగినటువంటి వ్యక్తి గత పాలకవర్గాలు చేసింది ఏమీ లేదని చెప్పి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని లైబ్రరీలో ఉన్న విద్యార్థులను నిరుద్యోగులను కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అల్వాల కార్తీక్ 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాన్నారపు సంగీత్, 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ లక్ష్మి,



సురేందర్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ వినయ్ కుమార్ గోవిందు శ్వేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మమ్మద్ సమద్ భాయ్ గన్నారపు కమల్ కుమార్ గద్దల శివప్రసాద్ గోల్కొండ సాంబయ్య ఇసం పెల్లి క్రాంతి రమేష్ పవన్ మహేష్ అభినయ్ సతీష్ తదితరు డివిజన్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

నేరేడుచర్ల, మే 24(తీన్మార్ న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అనారోగ్యంతో మృతి చెందిన దివ్యాంగుడైన పెద్దపంగు అచ్చయ్య కుటుంబ దీనావస్థని తెలుసుకొని వారికి నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యుల సహాయంతో రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం వారీ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ తమ సభ్యుల సహకారంతో కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటూ మానవతా దృక్పథంతో స్పందిస్తుందని, పేదలకు అందించే సేవలలో లయన్స్ క్లబ్ ముందుంటుందని, కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న వారి కుమారుడి చదువులకు కూడా అవసరమైన తోడ్పాటు అందిస్తామని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు షేక్ యూసుఫ్,





సూరారపు వెంకన్న గౌడ్, చిత్రం విశ్వనాథ్, కరెంట్ ఖాదర్ బాషా, మచ్చ సైదులు (పాస్టర్), మచ్చమోహన్, ప్రకాష్, ఎస్కె రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో ఆగని మొరం దందా

### పోలీసులకు పట్టించి కేసు నమోదు చేయించిన గ్రామయువకులు

### అక్రమంగా మట్టి వ్యాపారి చింతకింది వంశీకృష్ణ

చెన్నారావుపేట, మే 24 (తీన్మార్ న్యూస్): ఉప్పరపల్లిలో ఆగని మొరం దందా, పోలీసులకు పట్టించి కేసు నమోదు చేయించిన గ్రామ యువకులు. వివరాలలోకి వెళ్తే వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చింతకింది వంశి క్రిష్ణ గత కొన్ని సంత్సరాలుగా ప్రభుత్వ భూములు అయినా చెరువులు కుంటల్లో మట్టి, మొరంను అక్రమంగా తరలిస్తూ ఉండేవాడు. ఈ దందాలో అడ్డు వచ్చిన గ్రామస్తులను బెదిరిస్తూ గత ప్రభుత్వ అండ దండలతో చెలామణి అయ్యేవాడు. గత నెల రోజుల కిందట కూడా అక్రమంగా చెరువు మట్టి తరలిస్తూ పట్టు పడిన అయన ప్రవర్తన మార్చుకోకుండా అదే పంథాలో అక్రమ మట్టి తరలిస్తూ ఉన్నాడు. మంగళవారం అర్థరాత్రి ఉప్పరపల్లి శివారు, నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామ






ప్రాంతానికి చెందిన గుల్లకుంట చెరువులో జెసిబి, ట్రాక్టర్ లతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నాడు వంశీ కృష్ణ. ఈ విషయం తెలుసుకున్న ఉప్పరపల్లి గ్రామస్తులు అటు చెన్నరావుపేట మరియు నెక్కొండ పోలీసులకు సమాచారం అందించారు. అలాగే ఇరిగేషన్ శాఖకు అండ్ రెవెన్యూ శాఖకు కూడా సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ సమాచారాన్ని గ్రామ యువకులు దొనకొండ కర్ణాకర్ రెడ్డి, వట్టే రవి కిరణ్ రెడ్డి, వట్టే శ్రీనివాస్ రెడ్డి, కొండ్రెడ్డి రాజిరెడ్డి, రాజనాల రాజిరెడ్డి, కట్కూరి రాజిరెడ్డి లు అక్రమ మట్టి తరలిస్తున్న వంశి క్రిష్ణ యొక్క జెసిబి మరియు ట్రాక్టర్ ను పోలీసులకు అప్పగించడంతో చెనారావుపేట అండ్ నెక్కొండ పోలీసు వారు వాహనాలను స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి దొంగ పనులు చేస్తున్న వంశి క్రిష్ణ ను పోలీసు వారికి పట్టించినందుకు గ్రామస్తులు యువకులకు అభినందనలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఇలాంటి అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై ప్రభుత్వం మరియు పోలీసు శాఖ వారు కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# రాజధానిపై కుట్రలు

నల్గొండ, మే 24: తెలంగాణ రాజధాని విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కుట్రలు చేస్తున్నాయన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. నిన్న మొన్నటి వరకు లోక్ సభ ఎన్నికల్లో బిజీగా ఉన్న నేతలు తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి పెట్టారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్, బీజేపీపై మండిపడ్డారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ గురించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌పై కాంగ్రెస్, బీజేపీలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. మరో పదేళ్లు హైదరాబాద్‌ను కామన్ క్యాపిటల్ చేసే కుట్ర జరుగుతోందన్నారు. గతంలో పదేళ్లు కామన్ క్యాపిటల్ అంటేనే కేసీఆర్ వ్యతిరేకించారనీ గుర్తు చేశారు. ఇప్పుడు తిరిగి మరోసారి అలాంటి ప్రయత్నాలే కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్నాయనీ విమర్శించారు. హైదరాబాద్ ఇక కామన్ క్యాపిటల్ కాదు, తెలంగాణ క్యాపిటల్ అన్నారు హరీశ్‌రావు. కాంగ్రెస్, బీజేపీలకు అధికారమే ముఖ్యమని..కానీ తెలంగాణతో కేసీఆర్‌ది పేగుబంధమన్నారు. హైదరాబాద్‌ను కాపాడుకోవాలంటే.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలన్నారు హరీష్ రావు.

# ప్రశ్నించే గొంతు ఏనుగుల రాకేష్ రెడ్డికి అండగా నిలుద్దాం

### - ఇరుగు పిచ్చయ్య

మఠంపల్లి, మే 24(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మద్దతుగా హుజూర్ నగర్ నియోజవర్గం ఎన్నికల సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మఠంపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఇరుగు పిచయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని దుకాణ సముదాయాలు, మండల రెవెన్యూ, ఎంపిడిఓ కార్యాలయాలలో వ్యవసాయ శాఖ కార్యాలయం నందు గల ప్రభుత్వ అధికారులు, పట్టభద్రులకు ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకే పట్టం కట్టాలని, ఆ ప్రశ్నించే గొంతు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏనుగుల రాకేష్ రెడ్డి అని అన్నారు. చదువుకున్న వారు పట్టభద్రుల కష్టాలు తెలిసిన వ్యక్తి, ఎన్నో గొప్ప చదువులు చదివి, ఇప్పుడు ప్రజా సేవ చేద్దామని ముందుకు వచ్చిన వ్యక్తికి పట్టభద్రులు అందరూ అండగా నిలబడి మొదటి ప్రాధాన్యత ఓటుని ఏనుగుల రాకేష్ రెడ్డికే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు పిండిప్రోలు



రామచంద్రయ్య, బక్కమంతులు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి శ్రీనివాస్, అల్లిపురం మాజీ ఉపసర్పంచ్ చిన్నపంగు రాజీవ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బేత శివారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పోతబత్తిని శ్రీనివాస్, వేముల జోసెఫ్, చింతల నరసింహారావు, పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కై విస్తృత ప్రచారం

మఠంపల్లి, మే 24(తీన్మార్ న్యూస్): నల్గొండ, ఖమ్మం, వరంగల్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి గా పోటీచేస్తున్న తీన్మార్ మల్లన్న ను పట్టభద్రులు అత్యంత మెజార్టీతో గెలిపించాలాని మఠంపల్లి కాంగ్రెస్ నాయకుడు ఆధురి కిషోర్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన మఠంపల్లి లో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10సంవత్సరాలనుండి కెసిఆర్



ప్రభుత్వం చేస్తున్న అవినీతి పై ప్రశ్నించే గొంతుగా రాజీలేని పోరాటం చేసిన ధైర్యశాలి మల్లన్న అని అన్నారు. బిఆర్ఎస్ అవినీతిని ప్రశ్నించినందుకు ఆనాటి ప్రభుత్వం మల్లన్న పై 58 అక్రమ కేసులు పెట్టిందని తన క్యూ న్యూస్ ఛానల్ ను ధ్వంసం చేయించదని ఐనా బిఆర్ఎస్ ప్రభుత్వం పై రాజీలేని పోరాటం నిరుద్యోగ యువత కోసం ఆయన ప్రశ్నించే గొంతుకగా మారడాని అన్నారు. విద్యావంతులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును తీన్మార్ మల్లన్న కు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృపానందం, మాజీ ఉపసర్పంచ్ గాదె లూరుధుమరెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి శౌరి, అంథోని రెడ్డి, గొల్ల వెంకటయ్య, దైద రాయేల్, వీరబాబు, యేసుమల్ల రాములు, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించండి

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వేంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి టౌన్, మే 24(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ, అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని నల్లగొండ, వరంగల్, ఖమ్మం, జిల్లా ల పట్టభ ద్రులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడు బిట్స్ పీలాని లో గోల్డ్ మెడల్ సాధించిన యువకుడు ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి అని కొనియాడారు. ఇటువంటి చదువుకున్న వ్యక్తి చట్ట సభల్లోకి వస్తే విద్యార్థుల విద్యావంతుల, ప్రభుత్వ, ప్రయివేట్, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న కళాశాల ల ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయిస్తాడని ప్రభుత్వం తో కొట్లాడి, నిరుద్యోగులకు ప్రభుత్వ, ఉద్యోగ నోటిఫికేషన్ లు జారీ చేయిస్తాడని అన్నారు. అలాగే నిరుద్యోగ భృతి వచ్చే విధంగా కృషి చేస్తాడని తెలిపారు. రాకే ష్ రెడ్డి ని గెలిపిస్తే తనకు నెల వారి వచ్చే జీతం మొత్తం విద్యార్థుల కోసం ఖర్చు



పెడతాడని కోచింగ్ సెంటర్ లలో నిరుద్యోగుల కొరకు, ఉచిత విద్యను అమలు చేస్తాడని అన్నారు. పై వన్ని సాధ్యం కావాలంటే చదువు కున్న విద్యావంతులు ప్రయివేట్ మరియు గవర్న మెంట్ రంగాలలో మరియు ఇతర రంగాలలో పని చేసే పట్ట భద్రులు, ఆలోచించి ఈనెల 27వ తేదీన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3వ సీరియల్ నెంబర్ పై 1వ ప్రాధాన్యత ఓట్లు వేసి భారీ మెజారిటీ తో రాకేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.

# పోస్టల్ బాలేట్ వినియోగానికి నేడే చివరి రోజు

### జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, మే 24 (తీన్మార్ న్యూస్): పోస్టల్ బాలేట్ వినియోగానికి ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉందని, ఓటు హక్కు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పోస్టల్ బాలేట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా ములుగు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫెస్లిటేశన్ సెంటర్ నందు శుక్రవారం వరకు 50 మంది పోస్టల్ బాలేట్ వినియోగించుకున్నట్లు తెలిపారు. శనివారం కూడా కలెక్టరేట్ కొనసాగుతున్న ములుగు జిల్లా పరిదిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. శనివారం ఒక్క రోజే అవకాశం ఉందని తప్పని సరిగా ఓటు వేయాలని అన్నారు. పోస్టల్ బాలెట్ పొందిన ఓటరు తిరిగి 27వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియలో ఓటు హక్కు వినియోగానికి అవకాశం లేదని తెలిపారు. జిల్లాలోని శాఖల వారిగా అధికారులు ఫోకస్ చేసి సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి సమయం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.



# కుర్రారంలో మాతమ్మ, ఎల్లమ్మ ఉత్సవాలు





**- ముస్తాబైన మాతమ్మ, ఎల్లమ్మ దేవాలయం**

రాజపేట, మే 24(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, కుర్రారం గ్రామంలో మాతమ్మ పండుగకు నూతన దేవాలయం ముస్తాబయింది. శనివారం ఉదయం నుండి మాతమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 10 గంటలకు పోచమ్మ బోనాలు, సాయంత్రం విగ్రహ ఊరేగింపు ఆదివారం ఉదయం మాతమ్మ బోనాలు నాలుగు గంటలకు పటాలు తొక్కించుట మాతమ్మ మేకల గాగు పట్టుట 10 గంటలకు వనభోజనాలు, సోమవారం రోజు ఎల్లమ్మ పండుగ, సోమవారం రోజు ఉదయం 10 గంటలకు పుట్ట కమ్ముట సాయంత్రం 9 గంటలకు పుట్ట బంగారం కు వెళ్ళుట మంగళవారం రోజు పండగ కార్యక్రమాలు చేపట్టి వేషధారతో ఎల్లమ్మ కథ చెప్పడం కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చక దూరంగా ఉన్నా

**- ఆర్కాల గాల్ రెడ్డి**



రాజాపేట, మే 24(తీన్మార్ న్యూస్): గత కొంత కాలం నుండి బిఆర్ఎస్ పార్టీ విధివిధానాలు నచ్చక దూరంగా ఉంటున్నానని మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చల్లూరు గ్రామ సీనియర్ నాయకులు ఆర్కాల గాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం తనకు ఏ పార్టీతో సంబంధం లేదని, తటస్థంగా కొనసాగుతున్నట్లు వివరించారు. తన అనుచర వర్గంతో చర్చించిన తర్వాత త్వరలో తన రాజకీయ భవిష్యత్తును ప్రకటించనున్నట్లు గాల్ రెడ్డి చెప్పారు.

# రాజపేటలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం



రాజాపేట, మే 24(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో బిఆరెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శుక్రవారం నాయకులు ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో సంధిల భాస్కర్, రేగు సిద్ధులు, రాగిర్ కుమార్, గజ్జల రాజు, ఎర్రగోకుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి



ఆత్మకూర్, మే 24(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, మోట్లంపల్లి గ్రామానికి చెందిన మగ్గాల రాములు (42)సంవత్సరాలు చాతి నొప్పి భరించలేక తన ఇంట్లో చీరలతో ఉరి వేసుకున్నాడు. మృతుడి భార్య మన్నెమ్మ మరియు ముగ్గురు కూతుర్లతో హైదరాబాదులో కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. తనకు తరచుగా చాతిలో నొప్పి వస్తున్నాడంతో మొట్లపల్లి గ్రామానికి వెళ్లి ఆత్మకూరులో చికిత్స చేయించుకుని తిరిగి వస్తానని భార్యతో చెప్పి ఈనెల 18వ తారీఖున మోట్లంపల్లి గ్రామానికి వచ్చాడు. తనకు చాతినొప్పి తగ్గడం లేదని మనస్తాపంతో ఇంట్లో ఎవరూ లేనిది చూసి రెండు రోజుల క్రితం రేకుల షెడ్డుకు తన భార్య చీరతో ఉరేసుకుని చనిపోయినట్లు రాములు ఇంట్లో నుంచి దుర్వాసన వస్తున్నడంతో చుట్టుపక్కల వారు తన భార్యకు ఫోన్ ద్వారా తెలుపగా మృతుని భార్య మన్నెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపారు.

# మండలంలో పట్టభద్రులతో ముఖాముఖి చైతన్య సమావేశాలు

**భారాసా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటాం**

**రాకేష్ అన్న గెలుపు విద్యావంతుల జీవితాల్లో వెలుగు**

**ములుగు జిల్లా సీనియర్ నాయకుడు గంద్రకోట సుధీర్**





ములుగు, మే 24 (తీన్మార్ న్యూస్): ఉన్నత విద్యావంతుడు ప్రశ్నించడంలో ఉద్దండుడు గౌరవ పేరు ప్రతిష్టలు సాధించిన భారాసా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ములుగు జిల్లా గ్రంథాలయం లో విద్యార్థులతో ఉన్నత విద్యావంతులు కళాశాల లెక్చరర్స్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థించిన ఏనుగుల రాకేష్ రెడ్డి తమ అమూల్యమైన ఓటు వేయాలని విద్యావంతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా గంద్రకోట సుధీర్ మాట్లాడుతూ పదవున్నా లేకున్నా ప్రజల కోసం పరితపిస్తూ, మన కోసం అలుపెరగని పోరాటం చెయ్యడానికి కంకనబద్ధుడైన, ప్రశ్నించే గొంతుకగా, పనిచేసే వ్యక్తిగా పట్టభద్రుల ప్రతినిధిగా వారి సమస్యల కోసం పనిచేస్తాడని ఆయన అన్నారు ప్రభుత్వ కళాశాలలో



ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్ యూనివర్సిటి విద్యార్థుల సమస్యల పట్ల, నిరుద్యోగుల సమస్యల పట్ల కొట్లాడే ప్రశ్నించే వ్యక్తి మన అభ్యర్థి రాకేష్ రెడ్డి బిట్స్ పిలని లాంటి ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివిన అరుదైన విధ్యావేత్తను ప్రజలు తప్పకుండా శాసన మండలికి పంపాల్సిన బాధ్యత మనదే అనీ గంద్రకోట సుధీర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి సీరియల్ నెంబర్ 3 పై మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న ములుగు జిల్లా వ్యాప్తంగా పట్టభద్రులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాజ మొగిలి రవిందర్ రమేష్ దేవేందర్ సంతోష్ మాచర్ల ప్రభాకర్ ద్రోణాచారి మోరే రాజు యువరాజు జన్నారపు శ్రీను రాజు లింగమూర్తి కవంపెల్లి పెల్లి బాబు పట్టబద్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి

**- ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్**

వనపర్తి ప్రతినిధి, మే 24(తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలలో, చట్టసభల్లో బీసీలకు వాటాలు పెంచుతూ దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన బీసీ సదస్సులో ప్రొఫెసర్ మాట్లాడుతూ దేశ జనాభాలో సింహభాగమైన బీసీలకు ఆది నుంచి చట్టసభలలో అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలహక్కులు, రిజర్వేషన్ల కోసం ఐక్యపోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జయరాములు కుటుంబ సభ్యులతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ముఖ్య వక్తగా వచ్చిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, స్వారో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ ప్రతాప్, లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, టీజేస్ జిల్లా అధ్యక్షుడు కాదర్ పాషా, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, వనపర్తి



గద్దర్ రాజారాం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను సభలో సన్మానించారు. అంతకుముందు కళాకారులు నాగరాజు బృందం ప్రజలను ఉర్రూతలూగించింది.

# తారాస్థాయికి చేరిన పార్టీల గొడవలు

**- కక్షలతో దాడి, ఇరువురికి గాయాలు**



అచ్చంపేట, మే 24(తీన్మార్ న్యూస్): పట్టణంలోని సాయి నగర్ కాలనీలో ఎంపీ ఎలక్షన్ లో జరిగిన గొడవలకు సాయి నగర్ కాలనీ బిఆర్ఎస్ పార్టీ రెండో వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల భర్త సుంకరి బాలరాజు అదే కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లాలు యాదవ్ తో గొడవలు జరిగాయి. ఈ గొడవలో భాగంగా ఆ సమయంలో లాలు యాదవ్ కు సంబంధించిన వ్యక్తులపై లాలు యాదవ్ పై కేసు కావడంతో వారు బెలుపై విడుదలై ఉన్నారు. వారు దానిని ఆసరాగా చేసుకొని వారు లాలు యాదవ్ అవసరాల నిమిత్తము సాయిరాం థియేటర్ దగ్గర ఉన్న సమయంలో సుంకరి బాలరాజు వారి అనుచరులు అకస్మితంగా దాడి చేయడంతో లాలు యాదవ్ కు అంజి



యాదవ్ కు తీవ్రమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం వారు అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**- డెడ్ బాడీ తో పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన**



టేక్మాల్, మే 24(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండల కేంద్రంలోని జై దుర్గ భవాని వైన్స్ వద్ద యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం టేక్మాల్ మండలం ఏక్లాస్పూర్ గ్రామానికి చెందిన గుంటి రాజు (30) పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం లో వడ్లు అమ్ముకోవడానికి గురువారం తన తల్లితో కలిసి వచ్చాడు. కొనుగోలు కేంద్రం వద్ద చీకటి పడడంతో తన తల్లి ఇంటికి వెళ్ళిపోయింది. రాజుకు ప్రతిరోజు మద్యం సేవించే అలవాటు ఉండటంతో టేక్మాల్ వైన్స్ కు 8 గంటలకు వెళ్ళాడు. మద్యం సేవించడానికి వెళ్లిన రాజు డెడ్ బాడీ వైన్స్ ఆవరణ లో శుక్రవారం ఉదయం సిసి రోడ్డుపై పడి ఉ ఒడడంతో సంఘటన స్థలానికి పోలీసులు మరియు బంధువులు చేరుకున్నారు. మృతుని తల్లి రామమ్మ





ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి డెడ్ బాడీని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజు మృతి చెందడంతో అతని బంధువులు వైన్స్ వద్దకు వెళ్లి సిసి ఫుటేజీలను పరిశీలించడంతో డెడ్ బాడీని పర్మిట్ రూమ్ నుండి బయటపడేసినట్లు గుర్తించారు. రాజు డెడ్ బాడీని బయట పడేసిన వ్యక్తులను గుర్తించడంతో నిందితులపై చర్య తీసుకోవాలని డెడ్ బాడీతో టేక్మాల్ పోలీస్ స్టేషన్ ముందు ఉంచడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న అల్లాదుర్గం సీఐ రేణుక టేక్మాల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి నిందితులు ఎంతటి వారైనాచట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో డెడ్ బాడీని తీసుకువెళ్లి ఖననం చేశారు.

# సైబర్ క్రైమ్ సైబర్ మోసాలపై అవగాహన



ఆత్మకూర్, మే 24(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, నందిమల్ల గ్రామంలో శుక్రవారం రోజు సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆర్బిఐ వారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షతపై మరియు సైబర్ మోసాల పై సైబర్ క్రైమ్ లపై మండల కోఆర్డినేటర్ మస్తానయ్య, బీచ్పల్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి కూడా ఎలాంటి ఓటిపిలను షేర్ చేయకూడదని అదేవిధంగా సైబర్ క్రైమ్ మరియు సైబర్ మోసాలపై పాల్పడిన వారు తక్షణమే ఫిర్యాదు చేయాలని పలు అంశాలపై సూచనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కాలేరు వీరేష్ మృతి



**- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేముల**

రామన్నపేట, మే 24(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన కాలేరు వీరేష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వీరేష్ లారీ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి తెలుపగా ఎమ్మెల్యే భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, ఎంపీటీసీ రేహాన్, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, జెల్ల వెంకటేష్, సాల్వేరు లింగం, మినుముల సందీప్, కేశవదాసు వెంకటేశం, పెద్దగోని వెంకటేశం, తదితరులు ఉన్నారు.

# బడిలో చేర్పేందుకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి



**- యువతకు ఉపాధి అవకాశాలను కలిపించాలి**

**- దయానంద్ ముదిరాజ్**

వనపర్తి ప్రతినిధి, మే 24(తీన్మార్ న్యూస్): బడికి వెళ్లకుండా బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్చేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని వనపర్తి నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన దయానంద్ ముదిరాజ్ కోరారు. వనపర్తి మండలం నాగవరం చెంచు కాలనీ సందర్శించి మాట్లాడుతూ, కౌన్సిలింగ్ కోసం ఉన్నతాధికారులతో కమిటీలు వేయాలన్నారు. చదివిన కొలువులు రావన్న నిస్పృహ తల్లిదండ్రులు యువతలో ఉందని, విద్యార్థులు యువత నిరుద్యోగ పరిస్థితులను చూసి చదువులను మధ్యలోనే ఆపేస్తున్నారని, యువతకు ఉపాధి చూపాలన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు ఆయన కోరారు.

# హామీలు అమలె ఎక్కడ

ఖమ్మం, మే 24: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామన్నారు. కానీ ఒక్క హామీ అమలుచేసి ఐదు గ్యారంటీలు నెరవేర్చామని సీఎం రేవంత్ చెప్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలలో 13 హామీలు ఉన్నాయని అవి కాకుండా మేనిఫెస్టోలో 407 హామీలు ఉన్నాయని గుర్తు చేశారు. మొత్తం 420 హామీలకు గానూ ఒక్క ఫ్రీ బస్సు మాత్రమే అమలు అవుతుందని వివరించారు. సన్న వడ్లకే బోనస్ అంటే ఇది బోగస్ ప్రభుత్వమా నిజమైన ప్రభుత్వమా అని ప్రశ్నించారు కేటీఆర్. ఏదో వస్తుందని ఆశపడితే ఉన్నది కూడా పోయిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు వస్తే.. ఇప్పుడు ఓట్లు వేసేటప్పుడు మాత్రమే రైతుబంధు వస్తుందని మండిపడ్డారు. తీరా వడ్లకు బోనస్ విషయంలోనూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపించారు.

# రక్తదానంతో అపారమైన మానవియత

**– జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి**

**– అవార్డు గ్రహీత చింత సుధీర్ కు ఘన సన్మానం**

జగిత్యాల,మే24 : రక్త దానం చేయడం,రక్త ధాతలతో చేయించడంలో అపారమైన మానవియత దాగి ఉందని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి అన్నారు. రక్త దానం చేయడం, చేయించడంతో పాటు కరోనా విపత్కర సమయంలో తన ఆటోనే అంబులెన్సుగా మార్చి 103 రోజులు కరోనా పేషేంట్లకు ఉచితంగా రవాణా సదుపాయం కల్పించడం తో పాటు, భోజన వసతి కల్పించిన జగిత్యాలకు చెందిన సామాజిక సేవకులు చింత సుధీర్ హైదరాబాద్ కు చెందిన సంస్థ ఇటీవల "మహా మయురా సేవా అవార్డ్" అందించిన సందర్భంగా గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్లో జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు సుధీర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాణంతో ఒకరికి ప్రాణధానం చేసినట్లవుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్త దానం చేయడం ఆపదలో సాయం చేసినట్లేనని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొట్టమొదటి సారిగా ఒక సామాన్య వ్యక్తి 6 వేలకు పైగా రక్తదానాలు చేయించి తాను స్వయంగా 54 సార్లు రక్తదానం చేసి సుధీర్ సమాజంలో ఆదర్శంగా నిలిచాడని కిషన్ రెడ్డి కొనియాడారు.కృత్రిమంగా దొరకని రక్తాన్ని దానం చేయడమంటే వారు జీవితంలో రాణిస్తారనే దానికి సంకేతమన్నారు. ఉదారతతో రక్తదానం అభాగ్యులకు ప్రాణ దానం లాంటిదని చెబుతూ యువత రక్తదానం చేయడానికి చైతన్యం తీసుకువస్తున్నా సుధీర్ ను సన్మానించుకోవడం బాధ్యత అని కిషన్ రెడ్డి తెలిపారు. సుధీర్ తో కేకు కట్ చేయించగా పాత్రికేయులు శాలువలతో సన్మానించి జ్ఞపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ద్యావర సంజీవరాజు, కళాశ్రీ గుండేటి రాజు, తిరునగరి శ్రీనివాస్,పెండెం మహేందర్, పిస్క సంపత్, కొంకటి మహేంద్ర నాథ్,ఆముధ లింగారెడ్డి, చింత రోజా, తారక్ తదితరులు పాల్గొన్నారు.

# జెమిని టివిలో మే 27నుండి అద్భుత దృశ్యకావ్యం శ్రీమద్ రామాయణం సీరియల్ ప్రారంభం

**మే 27 నుండి జూన్ 1 వరకు ప్రసారమయ్యే" ఎపిసోడ్స్ పై కాసుల వర్షం" అనే కాంటెస్ట్"**

**6 రోజులపాటు ఎపిసోడ్స్ పై అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్తే 1000 రూపాయిలు**

**ప్రతి రోజు 500 మంది లక్కీ విజేతలని ఎంపిక**

హైదరాబాద్: జెమిని టివిలో మే 27నుండి అద్భుత దృశ్యకావ్యం శ్రీమద్ రామాయణం సీరియల్ ప్రారంభమవుతుంది.మానవ సమాజానికి ఆదర్శవంతమైన విలువలను చాటి చెప్పిన శ్రీ మహా విష్ణువు అవతార గాథే " శ్రీ మధ్ రామాయణం". తండ్రి మాట జవదాటని కొడుకుగా, అన్నగా, ఏకపత్నీవ్రతుడిగా,స్నేహితుడిగా, ప్రజల క్షేమం కోసం ధర్మం తప్పని రాజుగా, అందరికి ఆదర్శంగా నిలిచిన శ్రీరామగాథను ఎన్ని సార్లు చూసినా తనివి తీరదు. ఈ శ్రీమద్ రామాయణం సీరియల్ లో..శ్రీ రాముని అవతార విశిష్టత , జన్మ వృత్తాంతం,... లంకాధిపతి అయిన రావణాసు రుడి జన్మ వృత్తాంతం మొదలుకుని రామాయణంలోని అన్ని ఘట్టాలను కనులకు కట్టినట్లుగా అద్భుతమైన సాంకేతిక విలువలతో అత్యద్భు తంగా చిత్రీకరించి శ్రీ రామ గాథను జెమిని టివి అభిమాన ప్రేక్షకులందరికి ఎప్పటికి గుర్తుంది పోయేలా అందించడం జరుగు తోంది. శ్రీ వాల్మీకి విరచిత రామాయణం "శ్రీమద్ రామాయ ణం"గా సూపర్ గ్రాఫిక్ టెక్నాలజీతో, అనుభవజ్ఞులైన నటీనటుల పెరఫార్మెన్సు తో, మనుసుని ఆకట్టుకునే డైలాగ్స్ తో , ప్రతి తెలుగు ప్రేక్షకుడిని అలరించడానికి మే 27 వ తేదినుండి. సోమవారం నుండి శనివారం వరకు, ప్రతి రోజు సాయంత్రం 6 గంటల 30 నిమిషాలనుండి 7 గంట 30 నిమిషాల వరకు ప్రసారం కానుంది. శ్రీమద్ రామాయణం సీరియల్ ప్రారంభ సందర్భంగా జెమిని టివి,"జెమినిలో కాసుల వర్షం" అనే కాంటెస్ట్"ని నిర్వహి స్తోంది. మే 27 నుండి జూన్ 1 వరకు ప్రసారమయ్యే శ్రీమద్ రామాయణం సీరియల్ ఎపిసోడ్స్ లో ఆరు రోజులపాటు అడిగే ప్రశ్నలకు ప్రేక్షకులు మిస్డ్ కాల్ ద్వార సమాధానాలను తెలియజేసి 1000 రూపాయిల నగదు బహుమతిని పొందే అవకాశం ఈ కాంటెస్ట్ ద్వారా లభిస్తుంది. ప్రతి రోజు 500 మంది లక్కీ విజేతలని ఎన్నుకుంటారు. ఈ అవకాశం ఈనెల 27 నుండి జూన్ 01 వరకు మాత్రమే..! సాయంత్రం 6.30ని.ల నుండి రాత్రి 9 గంటల వరకు జెమిని టివి చూడండి జెమినిలో కాసుల వర్షం కాంటెస్ట్లో పాల్గొనండి లక్కీ విజేతలుగా నగదు బహుమతిని గెలవండి.

# ఈనెల 25 నుండి 27 వరకు బల్క్ ఎస్ఎంఎస్ లపై నిషేధం

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని, ఇలా త్రిపాఠి**




PROCEEDINGS OF THE DISTRICT ELECTION OFFICER & COLLECTOR:: MULUGU

PRESENT:: SMT ILA TRIPATHI.IAS

Proc.No.H/03/2024. Dt.24.05.2024

Sub: Elections - Legislative Council – Warangal- Khammam- Nalgonda Graduates' Constituency -Declaration of Holiday on the day before the day of poll, on the date of poll and on the day of counting of votes - Orders-Issued.

Ref: 1.G.O.Rt.No. 726,dt. 24.5.2024, General Administration (Elections-A) Dept. Government of Telangana.

2.ECI,New Delhi Press Note No.ECI/PN/59/2024,dt.25.4.2024.

******

ORDER:

Attention is invited to the subject & references cited, the Election Commission of India, has announced the schedule for Bye-Election to the Telangana Legislative Council from Warangal-Khammam-Nalgonda Graduates Constituency, as per schedule, the poll will be held on 27.5.2024 (Monday) and counting of votes will be held on 5.6.2024(Wednesday).

In view of the above, the District Administration has decided to declare paid holiday for the offices/institutions where Polling Stations and Counting Centers are established on the day of poll i.e, 27.5.2024 (Monday) on the day before the day of Poll i.e, 26.5.2024 (Sunday) and the day fixed for Counting i.e., on 5.6.2024 (Wednesday) for the ongoing Bye-Election to the Telangana Legislative Council from Warangal-Khammam-Nalgonda Graduates Constituency.

The Heads of the concerned institutions/offices shall take necessary action to implement the orders scrupulously.

District Election Officer & Collector, Mulugu.

To
All the District Officers in Mulugu District.
Copy submitted to the CEO, Telangana State, Hyderabad.

ములుగు, మే 24 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా ఈనెల 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్ లపై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని, ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని కోరారు.

# మహిళలు జననాంగాల్లో టాల్కమ్ పౌడర్ వాడొద్దని నిపుణుల సూచన

**ఆరేండ్లపాటు 50 వేల మంది మహిళలపై అధ్యయనంలో వెల్లడి**

హైదరాబాద్, మే 24: ఇంట్లో రోజూ వాడే టాల్కమ్ పౌడర్తో మహిళల్లో అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నదని అమెరికాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ పరిశోధకులు పేర్కొన్నారు. జననాంగాలపై టాల్కమ్ పౌడర్ను తరుచుగా వాడే మహిళల్లో ఈ ప్రమాదం ఎక్కువగా ఉన్నట్టు వెల్లడించారు. మహిళలు జననాంగాల్లో టాల్కమ్ పౌడర్ వినియోగాన్ని నిలిపివేయాలని సూచించారు. 2003-2009 మధ్య అమెరికాలోని 50,884 మంది మహిళలపై ఈ పరిశోధనలు చేసినట్టు వివరించారు. ఈ వివరాలు 'జర్నల్ ఆఫ్ క్లినికల్ ఆంకాలజీ'లో ప్రచురితమయ్యాయి.టాల్కమ్ పౌడర్లో ఆస్బెస్టాస్ అనే ఖనిజాన్ని వినియోగిస్తారు. ఇది క్యాన్సర్కు కారకంగా పనిచేస్తుందని, దీన్ని పీల్చినా కూడా ప్రమాదమేనని పరిశోధకులు చెబుతున్నారు. ఆస్బెస్టాస్ లేని టాల్కమ్ పౌడర్తో పెద్దగా ప్రమాదం ఉండబోదని పేర్కొన్నారు. కాగా.. పొత్తి కడుపులోకి వ్యాపించే వరకూ అండాశయ క్యాన్సర్ను గుర్తించడం కష్టమని వైద్యులు చెబుతున్నారు. ఈ దశలో క్యాన్సర్ను నయం చేయడం కష్టమని, తగిన చికిత్స లేకుంటే ఇది మరణానికి దారితీయవచ్చని హెచ్చరిస్తున్నారు.

### ఏమిటీ అండాశయ క్యాన్సర్?

మహిళల్లో సాధారణంగా కనిపించే ఎనిమిది రకాల క్యాన్సర్లలో అండాశయ క్యాన్సర్ ఒకటి. అండాలను విడుదల చేసే అండాశయంపై ఇది తొలుత ప్రభావం చూపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా దాదాపు మూడు లక్షల మంది మహిళలు ఈ క్యాన్సర్బారిన పడుతున్నారు. ప్రతీ 87 మంది మహిళల్లో ఒకరికి ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదమున్నట్టు, ప్రతీ 130 మంది మహిళల్లో ఒకరు ఈ క్యాన్సర్తో మరణిస్తున్నట్టు ఒవేరియన్ క్యాన్సర్ రిసెర్చ్ అలయన్స్ గణాంకాలు చెబుతున్నాయి.

# కాకతీయలో కీలక ఫైళ్లు మాయం

వరంగల్: కాకతీయ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అవినీతి అక్రమాల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. తాటికొండ రమేష్ అవినీతిపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో ఆయన ఉంటున్న లాడ్జి గది నుంచి ముఖ్యమైన ఫైల్స్ మాయమయ్యాయని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ జనరల్ సెక్రటరీ మామిడాల ఇస్తారి మంగళవారం రిజిస్ట్రార్కు ఫిర్యాదు చేశారు.ప్రొ.రమేష్పై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా ముఖ్య కార్యదర్శి విజిలెన్స్ విచారణ కొరకు ఆదేశించిన సంగతి తెలిసిందే. అదే రోజు విద్యా శాఖ కార్యదర్శి కేయూ రిజిస్ట్రార్ మల్లా రెడ్డికి ఎటువంటి ఫైల్స్ ముట్ట కూడదని మౌఖిక ఆదేశాలిచ్చినట్టు ఇస్తారి తెలిపారు. 20వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట సమయం లో యూనివర్సిటీ నుంచి పలు ఫైళ్లు బయటకు వెళ్లాయని ఇస్తారి ఆరోపించారు. విషయం తెలుసుకున్న అకుట్ కమిటీ పరిపాలన భవనానికి చేరుకొని రిజిస్ట్రార్ను నిలదీసినట్లు తెలిపారు. వీసీ రమేష్ గత నాలుగు రోజుల నుంచి కేయూకు రావట్లేదని, విజిలెన్స్ విచారణలో అవసరమయిన ఫైళ్లను తారుమారు చేసేందుకు ఇంటికి తరలించారని ఆరోపించారు. ఉన్నత విద్యాశాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నా ఫైళ్లను బయటకు తీసుకు వెళ్లడంపై ఇస్తారి అనుమానం వ్యక్తం చేశారు. గత మూడేళ్లలో వీసీ తన పాలనను లాడ్జీ నుండే కొనసాగించారని ఆరోపించారు. లాడ్జి నుంచి తరలించిన ఫైళ్లలో పలు మార్పులు చేసే అవకాశం ఉందని అను మానం వ్యక్తం చేశారు. వివిధ డీన్ల వద్ద నున్న పీహెచ్డీ, పార్ట్ టైం ఫుల్ టైమ్ అడ్మిషన్లకు సంబంధించిన ఫైళ్లు, విద్యార్థులకు వచ్చిన మార్కుల లిస్ట్, కంప్యూటర్ కొనుగోలుకు సంబంధించిన అప్రూవల్ ఆర్డర్లను మార్చే అవకాశం ఉందని ఇస్తారి ఆరోపించారు. వీసీకి సంబంధించిన సొంత పుస్తకాలు, మెమెంటోలు, వ్యక్తిగత సామా నులు తీసుకువెళ్లి ఉండొచ్చని రిజిస్ట్రార్ చెప్పిన మాటలను ఆకుట్ ఖండిస్తుందని ఇస్తారి చెప్పారు. వీసీ ఉన్న లాడ్జి సీసీ ఫుటేజీని విడుదల చేసి ఫైళ్లు మాయం చేసిన వారిని శిక్షించాలని రిజిస్ట్రార్కు ఫిర్యాదు చేశారు. కేయూ పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయను న్నట్లు తెలిపారు.గత మూడేళ్లలో కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్. తాటికొండ రమేష్ మీద అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యునివర్సిటీ టీచర్ల సంఘం జనవరిలో సీఎం రేవంత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శికి రెండు సార్లు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కేయూ వీసీపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం మే 18న ఆదేశాలు జారీ చేశారు. వర్సిటీ టీచింగ్ స్టాఫ్ సంఘం జనరల్ సెక్రటరీ మామి డాల ఇస్తారి మాట్లాడుతూ గత మూడేళ్లలో వీసీ ప్రొ. తాటికొండ రమేష్ టీచర్లు, విద్యార్థుల వ్యతిరేక విధానాలను అను సరించారని ఆరోపించారు. పలు అక్రమాలకు పాల్ప డ్డారని, గతంలో కేయూ పాలక మండలికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వచ్చింద న్నారు.

# పదిహేను రోజుల్లో ప్రాజెక్టు పనుల పూర్తికి కసరత్తు

పెద్దపల్లి: తెలంగాణ సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టు పై భేటీ అనంతరం ఒక నిర్ణయానికి వచ్చింది. వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని 15 రోజుల్లో పార్వతి బ్యారేజీ తాత్కాలిక పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. పెద్దపల్లి జిల్లా మంథని మండలం పార్వతి బ్యారేజీలను సి డబ్ల్యూ పి ఆర్ ఎస్ పూణే నుండి వచ్చిన నిపుణుల బృందం పరిశీలిస్తోంది.ముగ్గురు టెక్నికల్ నిపుణులు బ్యారేజీలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నారు.బ్యారేజీ ల వద్ద (ఎన్డిటి) నాన్ డిస్ట్రక్టివ్ టెస్ట్, జియో ఫిజికల్ మరియు జియో టెక్నికల్ టెస్టులను నిర్వహించారు. భారీ వర్షాలకు వచ్చే ఫ్లాడ్ను తట్టుకునే విధంగా బ్యరేజీలోని సిమెంటు బ్లాకులు, బ్యారేజీ నిర్మాణాలు తట్టుకుంటాయా లేదా అనే కోణంలో క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ మూడు బ్యారేజీల పనులకు సంబంధించిన ఖర్చు నిర్మాణ సంస్థలే భరించనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. పార్వతి బ్యారేజ్ కింది భాగంలో 61వ గేటు వద్ద కుంగిపోయిన గార్డర్లను పరిశీలించారు. పార్వతి బ్యారేజ్ వద్ద 9 మీటర్ల ఎత్తులో నీటిని నిలువ చేయనున్నారు.ఈ జియో ట్యూబులు అల్ట్రా వయోలెట్ కిరణాలను తట్టుకునే విధంగా 30,40 సంవత్సరాల వరకు మన్నుతాయని అధికారులు చెబుతున్నారు. వాటిని ఈఎన్ సి (ఓ అండ్ ఎం) నాగేందర్రావు నేతృత్వంలో వాటిని పరిశీలించినట్టు అధికారులు చెప్తున్నారు. దీనికి సంబంధించి రెండు రోజుల్లో సంస్థ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత మరో రెండు రోజుల్లో ఎన్ జి ఆర్ ఐ, సి ఎస్ ఎం ఆర్ ఎస్ నిపుణులు కూడా మేడిగడ్డ, అన్నారం, పార్వతి బ్యారేజ్ ని పరిశీలించను న్నారు. మొత్తానికైతే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని 15 రోజుల్లో పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తుంది.

# కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్ లకు మొదటి విడత శిక్షణ తరగతులు

కరీంనగర్: జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలు మెదక్ పార్లమెంటు పరిధిలోకి గల కౌంటింగ్ కేంద్రం నర్సాపూర్ బివిఆర్ ఐటి కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం, హుస్నాబాద్ నియోజకవర్గం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ సూపర్వైజర్లు 79 మంది, కౌంటింగ్ అసిస్టెంట్లను 80 మంది మొత్తం 159 మందిని నియమించినట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో జిల్లా మాస్టర్ ట్రైనర్ అధికారి అయోధ్య రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. లోకసభ పోలింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించినందుకు అందరినీ అభినందించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం కౌంటింగ్ సెంటర్లలో కౌంటర్లవారీగా ప్రతి సూపర్వైజర్ మిషన్లలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా నియోజకవర్గ ఏఆర్ఓ ను మాత్రమే సంపాదించాలి. కౌంటింగ్ ప్రక్రియలో నిర్వహణలో సూపర్వైజర్ల పాత్ర కీలకం ఇందుకోసం కౌంటింగ్ పక్రియ గురించి అవగాహన కలిగి ఉండాలి. కౌంటింగ్ ప్రక్రియ సైతం ఎటువంటి పొరపాట్లు జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్, జిల్లా ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ డిపిఓ,దేవకీదేవి మరియు జిల్లా మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు స్కూళ్ల బాధ్యత

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. పాఠశాల స్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేయాలని అందులో ఇందు కోసం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను అమలు చేయడం, పర్యవేక్షించడం, బలోపేతం చేయడం వంటి పనులు చూసుకుంటాయి. పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు పాఠశాలల యూనిఫామ్లు, మధ్యాహ్న భోజనం వంటివి అందించడంతో పాటు అన్ని ప్రభుత్వ పారిశు ధ్య పనులను అమ్మ ఆదర్శ కమిటీలే తీసుకుంటాయి. బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు కల్పించడం, చిన్న, పెద్ద మరమ్మతు పనులను చేపట్టడం, ఇప్పటికే ఉన్న, పనిచేయని టాయిలెట్ల పునరుద్ధరణ, నిర్వహణ, తరగతి గదుల విద్యుద్దీకరణ, స్కూలు ఆవరణలో పరిశుభ్రతగా ఉండేలా చూడడం, విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, స్కూలు భవనం మొత్తం నిర్వహణ, విద్యార్థులకు యూనిఫారాలు కుట్టించడం వంటి బాధ్యతలను కూడా ఈ కమిటీలకే అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించారు. అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలు ప్రతి స్కూలు స్థాయిలో మహిళ స్వయం సహాయక బృందాల నుంచి ఎంపిక చేస్తారు. గ్రామ సంస్థ లేదా ఏరియా స్థాయి సమాఖ్య ప్రెసిడెంట్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు స్కూలు హెడ్ మాస్టర్ మెంబర్ కన్వీనర్గా ఉంటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటారు. ఇలా చేయడం వల్ల వారికి ప్రభుత్వం కొంత మొత్తం చెల్లిస్తుంది.అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉ ండడంతో పాటు మహిళలకు ఆర్థికంగా చేయూతను అందించినట్టు అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. స్కూళ్లలో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై రేవంత్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లోని సర్కారు బడుల్లో అమలు చేస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించి రాష్ట్రంలో అమలు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు. అవసరం అయితే కార్పొరేట్ సంస్థల నంచి సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రయత్నం చేయాలని, సౌకర్యాల మెరుగుపరిచేందుకు ఎన్నారైల సహకారం తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు.

# స్కూలు యూనిఫారాలను తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం: పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నేడు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం, జలగం నగర్ లోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించి, ఏకరూప దుస్తుల తయారీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తుల అందజేతకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 2,48,837 మంది విద్యార్థులు ఉండగా, ఇందులో 1,15,990 మంది బాలురు, 1,32,857 మంది బాలికలు ఉన్నట్లు ఆయన అన్నారు. 1,185 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను గుర్తించి, ఏకరూప దుస్తుల తయారీకి చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. విద్యార్థుల వారిగా కొలతలు తీసుకొని, మహిళా శక్తి కుట్టు కేంద్రాలకు తయారీకి అప్పజెప్పినట్లు ఆయన అన్నారు.జలగం నగర్ మహిళా కుట్టు కేంద్రం లో 19 కుట్టు మిషన్లు ఉండగా, కటింగ్ మిషన్, కాజా మిషన్, బటన్ మిషన్ లు సమకూర్చినట్లు ఆయన అన్నారు. మిషన్ల ఆపరేటింగ్ నేర్చుకొని, మరికొందరికి నేర్పాలన్నారు. ప్రభుత్వ పాఠశా లల పిల్లలకు ఏకరూప దుస్తులు అందడంతో పాటు, స్వయం సహాయక సంఘాల వారికి ఉపాధికల్పన జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సందర్శన సందర్భంగా కలెక్టర్ స్వయం సహాయక సంఘ సభ్యులతో మాట్లాడారు. సంఘ సభ్యులు మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకొనే విధంగా ప్రభుత్వం ఆసరా ఇస్తున్నదని అన్నారు. మహిళాసంఘాలకు ఏకరూప దుస్తుల ఆర్డర్ ఇవ్వడమే కాక, కటింగ్, కాజా, బటన్ మిషన్ల కొనుగోలుకు ప్రభుత్వం తోడ్పాటు ఇచ్చిందని, ఇది ఎంతో సంతోష కరమని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఆర్థికంగాఎదిగి, సమాజంలో జీవనం సాగిస్తామని తెలిపారు.

# ప్రశ్నార్థకంగా ఆలయాల భద్రత

కరీంనగర్, : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లోని ఆలయాల భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది. భక్తుల్లో అభద్రత భావం ఏర్పడుతుంది. అరకొర భద్రత సిబ్బంది ఉన్నప్పటికి మొక్కుబడి డ్యూటీలు చేస్తు ప్రైవేట్ వ్యక్తులచే భద్రతను పర్యవేక్షించాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. తద్వారా ఆలయాల భద్రత గాలిలో దీపంలా మారుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరంలో ప్రముఖ ఆలయాలు ఉన్నాయి. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజన్న క్షేత్రం, కొండగట్టుకు ఎస్పీఎఫ్ భద్రత తూతూ మంత్రంగానే ఉండడం గమనార్హం. వేములవా డకు నిత్యం భక్తుల రద్దీ ఉంటుంది.సాధారణ రోజుల్లో 10 వేలమంది, ఆది, సోమవారాల్లో 25వేలు, ఉత్సవాల సమయం లో సుమారు రెండు లక్షల మంది స్వామివారిని దర్శించుకుంటారు. భక్తుల రద్దీతో ఉండే వేములవాడ రాజన్న ఆలయంలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయడానికి లక్షలాది రూపాయలు వెచ్చించి మెటల్ డిటెక్టర్లు, హ్యాండ్ డిటెక్టర్లు కొనుగోలు చేశారు.భద్రత కోసం 12 మంది ఎస్ పి ఎఫ్ సిబ్బంది, 36 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ప్రోటోకాల్ పేరుతో ఐదుగురిని వాడుకుంటున్నారు. అంతే కాకుండా దేవాలయంలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను సైతం వదలడం లేదు. ఇవన్నీ అలా ఉండగా డ్యూటీ లో వినియోగించాల్సిన ఆయుధాలను సైతం ప్రైవేటు కాంట్రాక్టర్ల దగ్గర పనిచేసే అనామకులకు ఇచ్చేసి చేతులు దులుపుకుంటున్నారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులను పరిశీలించడానికి సెల్ ఫోన్ కాంట్రాక్టు సిబ్బందికి హ్యాండ్ డిటెక్టర్ ఇచ్చి చెక్ చేయించడం వివాదస్పదంగా మారింది.కొండగట్టుకు సాధారణ రోజుల్లో వేలల్లో, హనుమాన్ జయంతి సమయాల్లో లక్ష లాదిగా తరలివ స్తారు. ధర్మపురి, కాళేశ్వరం ఆలయాలకు నిత్యం భక్తుల రద్దీ ఉంటుంది. పుష్కరాల సమయంలో తెలంగాణతోపాటు మహారాష్ట్ర, చత్తీస్గఢ్, కర్ణాటక నుంచి భక్తులు పోటెత్తుతారు. భక్తుల రద్దీ నేపథ్యం లో పోలీసులే భద్రత చర్యలు చేపడుతున్నారుకొండగట్టులో 15మంది వరకు హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాది ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. స్వామివారి అలంకరణ వస్తువులు కాజేసి పారిపో యారు. ఆ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపినా.. ఆలయానికి ఎస్పీఎఫ్ భద్రత ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి కలగకపో వడం విశేషం. ఇక్కడ కూడా ఒక ఎస్సై, 10 మంది వరకు కానిస్టేబుళ్లను నియమించాలని భక్తులు కోరుతున్నారు. ఎస్పీఎఫ్ బలగాలు ఉంటే పుణ్యక్షే త్రాల్లో దళారుల అవినీతికి ముకుతాడు పడుతుందని, ఎలాంటి వ్యాపారాల్లోనైనా పారదర్శకత పెరుగుతుందని, ఫలితంగా ఆలయాలకు ఆదాయం, భక్తులకు సౌకర్యాలు రెట్టింపు అవుతాయని స్థానిక వ్యాపారులు, భక్తులు అభిప్రాయపడుతున్నారు. 18వ శతాబ్దంలో దక్షిణ భారతంలో కేవలం రెండు ఆలయాలు రోజుకు రూ. 4లక్షల ఆదాయం కలిగి ఉండేవి. అందులో ఒకటి తిరుమల, రెండోది వేములవాడ. ఈ విషయం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. స్వాతంత్ర్యానికి ముందే ఈ స్థాయిలో ఆదాయం ఉన్న అరుదైన దేవాలయం మన రాజరాజేశ్వర స్వామి ఆలయం. క్రమంగా గుడి ఆదాయం తగ్గిపోయింది.కొందరు పాలకులు ఈ ఆలయానికి వస్తే పదవిపోతుందని తప్పుడు ప్రచారం చేయడం కూడా ఆలయ అభివృద్ధి జరగకపోవడానికి ప్రధాన కారణంగా నిలిచింది. గత ప్రభుత్వం వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీను ఏర్పాటు చేసి రూ. 70 కోట్లు కేటాయించింది. అందులో రూ. 20 కోట్లు వెనక్కి వెళ్లాయి. ప్రస్తుత ఎమ్మెల్యే చొరవతో అందులో రూ. 20 కోట్లు తిరిగి తీసుకు రాగలిగారు. కొండగ ట్టుకు రూ. 500 కోట్లతో మాస్టర్ప్ ప్రతి పాదన ప్రకటనకే పరిమితమైంది. 2015లో ధర్మపురి, కాళేశ్వర ఆలయా లకు పుష్కరాల సమయాల్లో అసాధారణ తాకిడి కనిపించింది. ఈసారి అంతకుమించి భక్తులు వస్తారని అంచనా. ధర్మపురి, కాళేశ్వరా లకు కూడా ఎస్పీఎఫ్ భద్రత కల్పిస్తే.. పుష్కరాల సమయంలో స్థానిక పోలీసులతో సమన్వయం, భద్రతా ఏర్పాట్ల విషయంలో మరింత పకడ్బందీగా వ్యవహరించవచ్చని ఉమ్మడి జిల్లా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి

ఖమ్మం: లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం లోక్ సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.లోక్ సభ ఓట్ల లెక్కింపు ను ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపట్టనున్నట్లు ఆయన అన్నారు.లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల 7, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకు ఒకటి, మొత్తం 8 హాళ్లు ఏర్పాటుచేసినట్లు, ఒక్కో హాల్లో 14 టేబుళ్ల చొప్పున, ఒక్క ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 355 పోలింగ్ కేంద్రాలు వున్నందున అక్కడ 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. పోటీచేసిన అభ్యర్థులు 117 మంది ఏజెంట్ల ను నియమించవచ్చని, ఏజెంట్ల వివరాలు ఫారం 18 లో సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెంట్ల వివరాలు గురువారం సాయంత్రం లోగా సమర్పించాలన్నారు. జూన్ 4 న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని, ఉదయం 5 గంటలకు ఇవిఎం స్ట్రాంగ్ రూంలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ అభ్యర్థుల సమక్షంలో తెరవడం జరుగుతుందని ఆయన అన్నారు. పోటీ అభ్యర్థులు, చీఫ్ ఏజంట్లు సమయానికి కౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6.30 గంటలకల్లా కౌంటింగ్ కేంద్రానికి చేరాలన్నారు. ఏజెంట్లు పాసుల కొరకు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవ్వాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ల అనుమతి లేదని ఆయన అన్నారు. ఈ నెల 13న పోలింగ్ అనంతరం ఇవిఎం యంత్రాలను శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు తరలించి, 3 అంచెల పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు స్ట్రాంగ్ రూంలను సందర్శించవచ్చని ఆయన అన్నారు. వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 27 న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 83,879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదైనట్లు, జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నట్లు ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ల ద్వారా పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ కొరకు రిజర్వ్ తో సహా 129 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. 15 సెక్టార్ లు ఏర్పాటుచేసి, తహశీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించినట్లు ఆయన అన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండ లోని స్ట్రాంగ్ రూంకు పంపనున్నట్లు, కౌంటింగ్ జూన్ 5 న నల్గొండలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు, నోటా తో కలుపుకుని 53 ఉన్నట్లు, ప్రాధాన్యత క్రమంగా తమ ఓటును వేయాల్సి ఉంటుందని, ఓటు వేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ అవగాహన కల్పించారు.

# 9999 నెంబరు కోసం లక్షల కుమ్మరింపు

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఓ వ్యక్తి చేసిన పని తెలిస్తే ఆశ్చర్యం వేయక తప్పదు. తన కారు రిజిస్ట్రేషన్ నెంబర్ కోసం ఏకంగా రూ. 25.5 లక్షలు ఖర్చు చేశాడు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా అథారిటీ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం వాహనాల రిజిస్ట్రేషన్‌ను టీఎస్ (ట్రా) సిరీస్ నుంచి టీజీ (ఎఉ)గా మార్చిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన ఫాన్సీ నెంబర్ల వేలంలో ఒక కారు యజమాని '9999' నెంబర్ కోసం పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టారు.

**టీజీ సిరీస్ '9999' కోసం పోటీ**

టీజీ సిరీస్‌లో '9999' ఫాన్సీ రిజిస్ట్రేషన్ నంబర్ పొందడానికి కారు యజమాని రూ. 25.5 లక్షలు చెల్లించినట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా అథారిటీ అధికారులు తెలిపారు. దీనిపై హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్ స్పందించారు. ఫ్యాన్సీ రిజిస్ట్రేషన్ నంబర్ల కోసం ఆన్‌లైన్ ద్వారా వేలం వేయడం సహజమని చెప్పారు. సోమవారం నిర్వహించిన వేలంలో '9999' నెంబర్ అత్యధిక బిడ్ మొత్తానికి అమ్ముడబోయినట్లు చెప్పారు. కారు యజమాని తన హై-ఎండ్ వాహనం కోసం ఎఉ - 09 9999 నంబర్ ప్లేట్ కోసం రూ. 25,50,002 చెల్లించినట్లు వెల్లడించారు.

**'9999' కోసం 11 మంది పోటీ**

ఆన్‌లైన్‌లో సోమవారం జరిగిన ఫ్యాన్సీ నంబర్ వేలంలో '9999' కోసం 11 మంది పోటీపడినట్లు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్ చెప్పారు. అత్యధికంగా ఫాన్సీ నెంబర్ రూ. 25.5 లక్షలు పలికినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన వేలంలో ఒక ఫ్యాన్సీ నంబర్‌కు అత్యధిక బిడ్ మొత్తం ఇదేనని, తెలంగాణలో రికార్డు అని వెల్లడించారు.

గత ఏడాది ఆగస్టులో నిర్వహించిన వేలంలో '9999' నంబర్ 21.6 లక్షలు వసూలు చేసింది. ఇతర ఫాన్సీ నంబర్ల వేలంలో ఖైరతాబాద్ రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) కార్యాలయం రూ. 43 లక్షలకు పైగా ఆదాయాన్ని ఆర్జించింది. ఫ్యాన్సీ నంబర్స్ కావాలని ఎవరైనా ఆసక్తి చూపితే రూ. 50,000 చెల్లించి దానిని రిజర్వ్ చేసుకోవచ్చని, ఒక వేళ ఒకటి కంటే ఎక్కువ మంది బిడ్డర్లు ఉంటే బిడ్డింగ్ జరుగుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో వాహనాల రిజిస్ట్రేషన్ కోడ్‌ను టీఎస్ నుంచి టీజీగా మార్చిన సంగతి తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాహన రిజిస్ట్రేషన్ మార్క్‌లో మార్పు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు కేబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. దీంతో కేంద్రం తెలంగాణ వాహన రిజిస్ట్రేషన్ సిరీస్‌ను టీఎస్ నుంచి టీజీకి మార్పు చేస్తూ మార్చి 12న కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. మోటారు వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 41(6) కింద ఉన్న అధికారాలతో గెజిట్ నోటిఫికేషన్‌లో మార్పు చేసినట్లు కేంద్ర రవాణా శాఖ తెలిపింది. నోటిఫికేషన్‌లోని టేబుల్‌లో సీరియల్ నంబర్ 29ఏ కింద.. తెలంగాణ రాష్ట్రానికి ఇదివరకు ఉన్న టీఎస్ స్థానంలో ఇప్పుడు టీజీ మార్క్ కేటాయించినట్లు వెల్లడించింది. తెలంగాణలో ఇకపై రిజిస్టర్ అయ్యే వాహనాలకు టీఎస్‌కు బదులు టీజీ రానుంది. ఇది కొత్తగా రిజిస్ట్రేషన్ చేసే వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. పాత వాటికి యథావిధిగా టీఎస్ కొనసాగుతుందని, కొత్తగా మార్చుకోవాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

# జడ్చర్ల ఛైర్మన్ కు పదవీ గండం

మహబూబ్ నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మికి పదవీ గండం నెలకొంది. సొంత పార్టీ కౌన్సిలర్లే ఆమెపై అవిశ్వాసానికి సిద్ధం అయ్యారు. అయితే చైర్మన్‌తో పాటే వైస్ చైర్మన్‌పై కూడా అవిశ్వాసం తీర్మానం పెట్టాలని భావించినా అనివార్య కారణాల దృష్ట్యా ఉపసంహరించుకున్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఇద్దరు మహిళలే ఉండడంతో ప్రోటోకాల్?కే పరిమితం అవుతున్నారని అసంతృప్త కౌన్సిలర్ల చెబుతున్నారు. పాలనాపరమైన నిర్ణయాల్లో ఆలస్యం, ప్రజా సమస్యల పరిష్కారం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో మెజార్టీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. త్వరలోనే అవిశ్వాసానికి సంబంధించిన ఒక అడుగు ముందుకు పడే అవకాశం ఉంది. జడ్చర్ల మున్సిపాలిటీ లో మొత్తం 27 మంది కౌనిలర్లు ఉన్నారు. మొదట్లో బీఆర్ఎస్‌కు 23మంది కౌన్సిలర్లు ఉండగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారిన నేపథ్యంలో ముగ్గురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఇప్పటికీ మెజారిటీ కౌన్సిలర్ల మద్దతు బీఅర్ఎస్ పార్టీకేఉంది. ఇటీవలే సమావేశమైన 19మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికే మొగ్గు చూపారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చే యోచనలో ఉన్నారు.మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అనుమతి కోసం అసంతృప్త కౌన్సిలర్లు వేచి చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందే ఈ అంశం తెరపైకి వచ్చినప్పటికి నాడు లక్ష్మారెడ్డి ఒప్పుకోలేదని తెలిసింది. అయితే పరిస్థితుల్లో మార్పు కనిపించకపోవడంతో మరోమారు అవిశ్వాస తీర్మానాన్ని తెరపైకి తెచ్చారు కౌన్సిలర్లు. ప్రస్తుతం లక్ష్మారెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన కోసమే తీర్మానాన్ని పెండింగ్‌లో పెట్టారని పార్టీ వర్గాల సమాచారం. త్వరలోనే ఈ అంశంపై స్పష్టత తీసుకొని చైర్మన్‌ని మారుస్తామని అసంతృప్త కౌన్సిలర్లు చెబుతున్నారు.

# ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాకం

## - రాత్రంతా పోలీసు స్టేషన్ తో గడిపిన ప్రయాణికులు

సంగారెడ్డి: ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు నిర్వాహకుల అలసత్వం, డ్రైవర్ దురుసు ప్రవర్తనా తీరుతో ప్రయాణీకులు తమ గమ్య స్థానానికి వెళ్లకుండా రాత్రంతా పోలీస్ స్టేషన్ లో, బస్సులో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. హైదరాబాద్ నుంచి గోవాకు వెళ్లేందుకు 25 మంది ప్రయాణికులు వేర్వేరుగా ఓం శ్రీ ట్రావెల్స్ బస్సును బుక్ చేసుకున్నారు. ఎల్ బీ నగర్ నుంచి ప్రయాణికులను పికప్ చేసుకో వాల్సి ఉండగా మియాపూర్ వద్దకు రావాలని, ఆ డబ్బులు తామే చెల్లిస్తామని చెప్పడంతో ఆయా ఏరియాల నుంచి మియాపూర్ వరకు వచ్చి ట్రావెల్ బస్సులో ఎక్కారు. అక్కడి నుంచి ప్రారంభమైన బస్సులో కనీస సౌకర్యాలు లేకపోవడం, శుభ్రంగా లేకపోవడంతో పాటు విద్యుత్ వైర్లు తేలి ఉండడంతో డ్రైవర్ కు చెప్పగా నిర్లక్ష్యం గా సమధానమిస్తూ ప్రయాణికుల పట్ల దురుసుగా ప్రవర్తించి సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం అశోక్ నగర్ వద్దకు రాగానే మధ్యలో ఆపి బస్సు దిగి వెళ్లి పోయే ప్రయత్నం చేశాడు. దీంతో ప్రయాణికులు 100 కు డయల్ చేయడంతో పోలీసుల సహకారంతో డ్రైవర్ బస్సును రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడి నుంచి పరారైన బస్సు డ్రైవర్ ఉదయం వరకు రాలేదు. డ్రైవర్ కోసం, బస్సు కోసం వేచి చూస్తూ ప్రయాణికులు పిల్లా పాపలతో పోలీస్ స్టేషన్ ఎదుటే పడి గాపులు కాయాల్సి వచ్చింది. ట్రావెల్స్ యజమాని సునిల్ నిర్లక్ష్యం గా సమాధానమిస్తూ ఏం చేసుకుంటారో చేసుకోండని, కేసు పెడితే పెట్టుకోండని అంటున్నాడని ప్రయాణికులు తెలుపుతున్నారు. నిర్లక్ష్యం గా వ్యవహరించిన ఓం శ్రీ ట్రావెల్స్ బస్సు యజమాని సునిల్ పై, డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకుని ఫిట్ నెస్ లేని ఓం శ్రీ ట్రావెల్స్ బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్సీపురం పోలీస్ స్టేషన్ లో ప్రయాణికులు ఫిర్యాదు చేశారు.

# సైలెన్సర్ తీసేస్తే... కఠిన చర్యలు

హైదరాబాద్: ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేయకూడదు. ఒకవేళ మార్పు చేస్తే వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం సి. పి. ఓ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని రోడ్ రోలర్?తో ధ్వంసం చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు పోలీసులు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు విరుద్ధంగా.. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన 261కు పైగా సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 73 కాగా కాజీపేట 88, వరంగల్‌కు చెందినవి 100 వున్నాయి.అనంతరం ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని తెలిపారు. అలాగే శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోని ఈ చర్యలకు పాల్పడినట్లు వివరించారు. అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టామన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించు కోవాలని సూచించారు. ఎవరైన సైలెన్సర్ మార్పు చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ వాహనదారుడి లైసెన్స్‌ను 3 నెలలపాటు రద్దు చేస్తామని చెప్పారు. ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని సూచించారు. ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అక్రమ మైనింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

పెద్దపల్లి: జిల్లాలో అక్రమంగా ఇసుక, ఇతర గనుల మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు గట్టి నిఘా పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, ఇతర గనుల నుండి అక్రమంగా తరలించడం చట్ట ప్రకారం నేరమని, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, మైనింగ్, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ మైనింగ్ నివారణకు కృషి చేయాలని అన్నారు.మానేరు నది వద్ద ఇసుక మైనింగ్ కు జిల్లాలో ప్రస్తుతం ఎటువంటి అనుమతి లేదని, మానేరు నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మానేరు నది పరివాహకం వద్ద ఇసుక మైనింగ్ పట్ల ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని అప్పటి వరకు అక్కడి నుంచి ఇసుక తీసుకువెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. అక్రమ మైనింగ్, ఇసుక రవాణా చేసే వాహనాల యజమానులు, డ్రైవర్లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణా పట్ల ప్రజలు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెపారు.

# 1 నుంచి ఐదు శాతం పెరగనున్న టోల్ చార్జీలు



నల్గొండ: దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై మళ్లీ టోల్ చార్జీలు పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి పెరిగే టోల్ చార్జీలు పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో పెంపు వాయిదా పడింది. పెరిగిన టోల్ చార్జీలు జూన్ ఒకటో తేదీ అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారిని బిఓటి పద్ధతిలో విస్తరణ పనులకు అయిన వ్యయాన్ని రాబట్టుకు నేందుకు జిఎంఆర్ సంస్థ సిద్ధమైంది. జాతీయ రహదారిపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలోని కృష్ణా జిల్లా చిల్లకల్లు వద్ద ఒకొక్కటి చొప్పున మూడు టోల్‌ప్లాజాలను జీఎమ్మార్ సంస్థ ఏర్పాటు చేసింది. వీటి ద్వారా 2012 నుంచి టోల్‌ఫీజు వసూళ్లను కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది.నేషనల్ హైవే అథారిటీ నిబంధనల మేరకు ప్రతిఏటా ఏప్రిల్ ఒకటో తేదీన టోల్‌ఫీజు ధరలను పెంచుకునే వెసులుబాటు జీఎమ్మార్ సంస్థకు ఎన్‌హెచ్ఏఐ కల్పించింది. అయితే ఈసారి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టోల్ చార్జీల పెంపును ఎన్నికల సంఘం వాయిదా వేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో ఎన్నికలు జరుగుతుండగా.. చివరి విడత జూన్ 1న ముగియనుంది. ఆ రోజు అర్ధరాత్రి నుంచి పెరిగిన టోల్ ధరలు అమల్లోకి వస్తాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న హైదరాబాద్-విజయవాడ (65), హైదరాబాద్-వరంగల్ (163) జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. విజయవాడ -జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలోని చిల్లకల్లు(నందిగామ), వరంగల్ హైవేపై బీబీనగర్ మండలం గూడురు టోల్‌ప్లాజాలు ఉన్నాయి. రోజుకు పంతంగి టోల్‌ప్లాజా మీదుగా సుమారు 30 వేలకు పైగా, గూడురు టోల్‌ప్లాజా వద్ద 27వేల వాహనాలకు పైగా రాకపోకలు సాగిస్తుంటాయి. తాజాగా యాదాద్రి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద పెరిగిన టోల్ చార్జీలు ఇలా ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు రెండు వైపు ప్రయాణానికి రూ. 5, చిన్న లారీ 10 టైర్స్ పై10 రూపాయలు పెరిగాయి. వాణిజ్య, భారీ గూడ్స్ లారీలకు రూ. 15 రూపాయలు పెరిగింది. మొత్తం ఐదు శాతం మేర టోల్ చార్జీలు పెంచినట్టు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు తెలిపారు.

# వరల్డ్ కప్‌లో కార్తిక్.. మెగా టోర్నీ కామెంటేటర్స్ వీళ్లే



టీ20 వరల్డ్ కప్ కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే బ్రాండ్ అంబాసిడర్లు ప్రమోషన్ పనుల్లో బిజీగా ఉండగా..

తాజాగా ఐసీసీ ఎలైట్ కామెంటరీ ప్యానెల్‌ను ప్రకటించింది. అందులో ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన ఆర్సీబీ మాజీ ఆటగాడు దినేశ్ కార్తిక్‌కు చోటు దక్కింది.

ఓవైపు స్టార్ స్పోర్ట్స్ కామెంటేటర్‌గా కొనసాగుతూనే కార్తిక్ ఐపీఎల్‌లోనూ ఫినిషర్‌గా మెరపులు మెరిపించాడు. అయితే.. ఎలిమినేటర్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో బెంగళూరు ఓటమి అనంతరం కార్తిక్ తన సుదీర్ఘ ఐపీఎల్ కెరీర్‌కు మంగళం పాడిన విషయం తెలిసిందే.

వరల్డ్ కప్ కెప్టెన్లతో..

కార్తిక్‌తో పాటు భారత మాజీ ఆటగాళ్లు రవి శాస్త్రి, సునీల్ గవాస్కర్, హర్ష భోగ్లేలు ఎలైట్ ప్యానెల్‌లో ఉన్నారు. ఇక విదేశీయుల జాబితాలో పొట్టి, వన్డే వరల్డ్ కప్ కెప్టెన్లతోపాటు ఇంగ్లండ్ మాజీ సారథి మైఖేల్ వాన్, ఇయాన్ బిషప్, మెల్ జోన్స్‌లు తమ మాటలతో కామెంటరీ బాక్స్‌లో సందడి చేయనున్నారు.

వరల్డ్ కప్ విజేతలైన రికీ పాంటింగ్, మాథ్యూ హేడెన్, రమిజ్ రాజా, ఇయాన్ మోర్గాన్, వకార్ యూనిస్, టామ్ మూడీ, వసీం అక్రమ్‌లు తమ విశ్లేషణలతో ఆటను రక్తి కట్టించనున్నారు. వీళ్లే కాకుండా డేల్ స్టెయిన్, గ్రేమ్ స్మిత్, మైఖేల్ ఆర్థర్, సౌమన్ డల్, షాన్ పొలాక్, కేటే మార్టిన్, జేమ్ ఒ బ్రెయిన్, నటాలీ జెర్మన్‌సన్, డానీ మోరిస్, అలిసన్ మిచెల్, అలాన్ విల్కిన్స్, బ్రియాన్ ముర్గట్రాయిడ్, మైక్ హేస్మన్, ఇయాన్ వార్డ్, అథర్ అలీ ఖాన్, రస్సెల్ అర్నాల్డ్, నీల్ ఓ బ్రెయిన్, కాస్ నాయిడు, వెస్టిండీస్ మాజీ సారథి డారెన్ గంగలు సైతం కామెంటరీ బాక్స్‌లో గొంతు చించుకోనున్నారు. ఈ ఏడాది అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ జూన్ 1న షురూ కానుంది.

# అతనే టీమిండియా కొత్త కోచ్- జై షా



రాహుల్ ద్రవిడ్ స్థానంలో టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు అందుకునే వ్యక్తి గురించి బీసీసీఐ కార్యదర్శి జై షా కీలక వ్యాఖ్యలు చేశాడు. బీసీసీఐ ఆఫర్ ఇస్తున్నా కోచ్ పదవిని చేపట్టడానికి విదేశీ మాజీ క్రికెటర్లు ఆసక్తి చూపించట్లేదని గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో జై షా వివరణ ఇచ్చాడు.

మాజీ ఆస్ట్రేలియన్ ప్లేయర్లు రికీ పాంటింగ్, జస్టిన్ లాంగర్‌లను అసలు బీసీసీఐ సంప్రదించలేదని తెలిపాడు.

స్టీఫెన్ ఫ్లెమింగ్, రికీ పాంటింగ్, జస్టిన్ లాంగర్ కోసం భారత క్రికెట్ బోర్డు ప్రయత్నించినప్పటికీ వాళ్లు ఆసక్తి చూపట్లేదని కథనాలు వచ్చిన విషయం తెలిసిందే. భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు అందుకున్న తర్వాత కుటుంబంతో ఎక్కువ సమయాన్ని గడపలేమోననే ఆలోచనతో తిరస్కరించానని పాంటింగ్ చెప్పాడు. ఫ్లెమింగ్ కూడా దాదాపు అదే కారణం చెప్పాడు.

మరోవైపు జస్టిన్ లాంగర్ టీమిండియా హెడ్ కోచ్ పదవి చుట్టూ ఒత్తిడితో పాటు రాజకీయాలు ఉంటాయని, ఈ విషయాన్ని కేఎల్ రాహుల్ తనకు చెప్పాడని అన్నాడు. ఇది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో జై షా కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టు కోచ్ పదవికి ఆస్ట్రేలియన్లను సంప్రదించలేదని, మన దేశవాళీ క్రికెట్ సిస్టమ్ గురించి లోతైన అవగాహన ఉన్నవారినే ఎంపిక చేస్తామని అన్నాడు.

"భారత క్రికెట్ నిర్మాణంపై లోతైన అవగాహన ఉన్న వారి కోసం, అంచెలంచెలుగా ఎదిగిన వాళ్లపై దృష్టిసారించాం. టీమిండియాను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడానికి మన కోచ్‌కు దేశవాళీ క్రికెట్‌పై లోతైన పరిజ్ఞానం ఉండటం ఎంతో కీలకం" అని జై షా అన్నాడు. జై షా వ్యాఖ్యలను బట్టి భారత మాజీ క్రికెటరే కోచ్ రేసులో ఉన్నాడని స్పష్టమవుతోంది. గౌతమ్ గంభీర్, ఆశిష్ నెహ్రాతో పాటు హర్భజన్ సింగ్ పోటీలో ఉన్నారని వార్తలు వస్తున్నాయి.

అయితే నెహ్రా, హర్భజన్ సింగ్ కంటే గంభీర్‌పైనే బీసీసీఐ ఆసక్తితో ఉందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఐపీఎల్‌లోనూ గంభీర్ తన మార్క్‌ను చూపించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఫైనల్‌కు చేర్చాడు. గంభీర్ రాకతో కేకేఆర్ జట్టులో దూకుడు పెరిగింది. టైటిల్‌కు అడుగు దూరంలోనే నిలిచింది. ఈ నేపథ్యంలో టీమిండియా కొత్త కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఎంపికవుతాడని జై షా కూడా పరోక్షంగా హింట్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

# రికీ, లాంగర్ వాదనలను కొట్టిపారేసిన జే షా



న్యూఢిల్లీ: భారత జట్టు చీఫ్ కోచ్ బాధ్యతలు చేపట్టాలంటూ ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్లను ఓ బీసీసీఐ అధికారి ఆశ్రయించినట్లు వచ్చిన వార్తలను జే షా ఖండించారు.

ఈ అంశంపై బీసీసీఐ కార్యదర్శి జే షా క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుత కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు వారసుడిగా భారతీయుడే ఎంపిక అవుతారని ఆయన పేరన్కొన్నారు. దేశంలో క్రికెట్‌పై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తే ఆ బాధ్యతలు చేపట్టనున్నట్లు షా తెలిపారు. రాహుల్ ద్రావిడ్ కోచింగ్ బాధ్యతలు టీ20 వరల్డ్‌కప్‌తో ముగియనున్నాయి.

అయితే ఆ పాత్రలో కొనసాగేందుకు ఆయన ఆసక్తిగా లేరు. నేను కానీ, లేక ఇతర బీసీసీఐ అధికారి కానీ .. ఆస్ట్రేలియా క్రికెటర్లను ఆశ్రయించలేదని, మీడియాల్లో వస్తున్న వార్తలు నిరాధారమైనవని షా తెలిపారు. ఐపీఎల్‌లో కోచింగ్ బాధ్యతలు చేపడుతున్న ఆసీస్ మాజీ క్రికెటర్లు రికీ పాంటింగ్, జస్టిన్ లాంగర్‌లు .. భారత హెడ్‌కోచ్ రేసులో ఉన్నట్లు తెలిసింది. ఓ బీసీసీఐ అధికారి దీని గురించి తనను అప్రోచ్ అయినట్లు కూడా రికీ పాంటింగ్ ఓ మీడియాకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే జే షా ఆ అంశంపై ప్రకటన చేశారు.

# నైట్‌రైడర్స్ పిలుస్తోంది!

**- ఫైనల్లో చోటు కోసం రైజర్స్, రాయల్స్ తహతహ**

**- నేడు ఐపీఎల్ క్వాలిఫయర్ 2 పోరు**

**- చెపాక్‌లో సన్‌రైజర్స్, రాయల్స్ అమీతుమీ**



ఐపీఎల్ 17వ సీజన్ ఉత్తమ బ్యాటింగ్ జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒకటి. 16 సీజన్ల ఐపీఎల్‌లో అత్యధిక స్కోరును సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో ఏకంగా మూడు సార్లు తిరగరాసింది. రికార్డులు బద్దలు కొడుతూ, ఆ రికార్డులను మళ్లీ తిరగరాస్తూ సాగింది సన్‌రైజర్స్ బ్యాటింగ్ విధ్వంసం. పవర్‌ప్లేలోనూ ఏకంగా రెండు సార్లు 100 ప్లస్ పరుగులు చేసింది.

సన్‌రైజర్స్ తరహా విధ్వంసక బ్యాటింగ్ లేకపోయినా.. ఐపీఎల్ 17వ సీజన్‌లోనే అత్యుత్తమ బౌలింగ్ బృందం రాజస్థాన్ రాయల్స్ సొంతం. నాణ్యమైన ఇద్దరు స్పిన్నర్లు, ప్రపంచ శ్రేణి లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌తో రాయల్స్ అద్భుతాలు చేసింది. పదునైన పేస్, మాయతో ప్రత్యర్థులను తికమకపెట్టింది. ఈ సీజన్లో రాయల్స్ బౌలర్ల దెబ్బకు దాదాపుగా అన్ని జట్లూ తలొంచాయి!.

ఉత్తమ బ్యాటర్లతో ఉత్తమ బౌలర్లు నేడు చెన్నై చెపాక్ స్టేడియంలో అమీతుమీకి సిద్ధమయ్యారు. క్వాలిఫయర్ 2లో విజయం సాధించిన టైటిల్ పోరులో కోల్‌కత నైట్‌రైడర్స్‌ను ఢకొట్టేందుకు ఇరు జట్లు తహతహ లాడుతున్నాయి. సన్‌రైజర్స్ బ్యాటర్లు వర్సెస్ రాయల్స్ బౌలర్లుగా సాగుతున్న ఈ సమరంలో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.

చెన్నై: సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ నేడు ఐపీఎల్ క్వాలిఫయర్ 2లో చావోరేవో తేల్చుకోనున్నాయి. ఐపీఎల్ ఫైనల్స్‌కు చేరుకునే మార్గంలో.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత క్వాలిఫయర్ 1లో కోల్‌కత నైట్‌రైడర్స్ చేతిలో పరాజయం పాలైంది. ఎలిమినేటర్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌ను ఓడించిన రాజస్థాన్ రాయల్స్ క్వాలిఫయర్ 2కు చేరుకుంది. వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓటముల పరంపరకు తెరదించిన రాజస్థాన్ రాయల్స్ నేడు క్వాలిఫయర్ 2లోనూ అదే జోరు చూపించేందుకు సిద్ధమవుతోంది. మొతెరాలో నిరాశపరిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నేడు చెపాక్‌లో సూపర్ విక్టరీపై కన్నేసింది. క్వాలిఫయర్ 2 విజేత ఆదివారం ఐపీఎల్ 17 ఫైనల్లో కోల్‌కత నైట్‌రైడర్స్‌తో ఢకొట్టనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ క్వాలిఫయర్ 2 పోరు నేడు.

ఆ ఇద్దరు మెరవాలి: సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసక బ్యాటింగ్ మంత్రకు కారణం ఓపెనర్లు. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మలు పవర్‌ప్లేలో పిండుకునే పరుగులతో సన్‌రైజర్స్ హైదరాబాద్ అలవోకగా భారీ స్కోర్లు సాధించింది. కీలక క్వాలిఫయర్ 2లో హెడ్, శర్మ రాణించటం కీలకం. అభిషేక్ శర్మ ఈ సీజన్లో ఏ ఇన్నింగ్స్‌లోనూ 30 బంతులు ఆడలేదు. అయినా, 500 పరుగుల చేరువలో ఉన్నాడు. పవర్‌ప్లేలో రాయల్స్ పేసర్లను ఓపెనర్లు చిత్తు చేస్తే సన్‌రైజర్స్‌కు ఎదురుండదు. వరుసగా రెండు మ్యాచుల్లో డకౌట్‌గా నిష్క్రమించిన ట్రావిశ్ హెడ్ నేడు ఎలా ఆడతాడో చూడాలి. మిడిల్ ఓవర్లలో క్లాసెన్, నితీశ్, త్రిపాఠి త్రయం స్పిన్ ద్వయం అశ్విన్, చాహల్‌ను ఎదుర్కొవాల్సి ఉంటుంది. చెపాక్ పిచ్‌పై సహజంగానే ఈ ఇద్దరు ప్రమాదకారులు. క్లాసెన్, నితీశ్, అబ్దుల్ సమద్ స్పిన్ వార్‌కు సిద్ధంగా ఉన్నారు. నాల్గో విదేశీ ఆటగాడి కోటాలో గ్లెన్ ఫిలిప్స్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. స్వల్ప స్కోర్ల చెపాక్‌లో అదనపు బ్యాటర్ అవసరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎడన్ మార్‌క్రామ్ సైతం అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. విజయకాంత్ స్థానంలో స్పిన్ వనరులుగా మార్కండెను వాడుకునే వీలుంది. పాట్ కమిన్స్, నటరాజన్, భువనేశ్వర్‌లు మంచి ఫామ్‌లో ఉండటం హైదరాబాద్‌కు అదనపు బలం.

సమిష్టి ప్రదర్శనపై.. : రాజస్థాన్ రాయల్స్ సమిష్టి ప్రదర్శనపై ఆధారపడి ఉంది. జోశ్ బట్లర్ దూరమవటం రాయల్స్‌కు గట్టి ఎదురుదెబ్బ. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, కెప్టెన్ సంజు శాంసన్ ఇద్దరూ ఫామ్‌లోకి రావటంతో రాయల్స్ శిబిరంలో జోశ్ పెరిగింది. రియాన్ పరాగ్ నిలకడగా రాణిస్తూ మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ భారం మోస్తున్నాడు. ధ్రువ్ జురెల్, హెట్‌మయర్ సైతం అంచనాలు అందుకుంటే రాయల్స్‌కు తిరుగుండదు. ట్రెంట్ బౌల్ట్ పదునైన పేస్, అశ్విన్-చాహల్ జోడీ మాయ రాయల్స్ ప్రధాన బలం. ఈ ముగ్గురు వికెట్ల వేటలో రాణించటంపైనే రాజస్థాన్ విజయావకాశాలు ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. సందీప్ శర్మను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఈ సీజన్‌లో సందీప్ శర్మ విస్మరించలేని ప్రదర్శన చేశాడు.

పిచ్, వాతావరణం: చెన్నై చెపాక్ పిచ్ స్వభావరీత్యా నెమ్మదిగా స్పందిస్తుంది. నాణ్యమైన స్పిన్నర్లు ఇక్కడ మ్యాచ్ ఫలితాలను ప్రభావితం చేయగలరు. రెండో ఇన్నింగ్స్ సమయంలో మంచు ప్రభావం సైతం ఉంటుంది. టాస్ నెగ్గిన తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన ఏడు మ్యాచుల్లో ఐదింట రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన జట్టు విజయం సాధించింది. ఇక్కడ సూపర్‌కింగ్స్ చేతిలో సన్‌రైజర్స్, రాయల్స్ పరాజయాలు చవిచూశాయి.

తుది జట్లు (అంచనా)

సన్‌రైజర్స్ హైదరాబాద్: ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ (వికెట్ కీపర్), అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్, పాట్ కమిన్స్ (కెప్టెన్), భువనేశ్వర్ కుమార్, టి నటరాజన్.

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, టామ్, సంజు శాంసన్ (కెప్టెన్, వికెట్ కీపర్), రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, షిమ్రోన్ హెట్‌మయర్, రోవ్‌మాన్ పావెల్, అశ్విన్, ట్రెంట్ బౌల్ట్, అవేశ్ ఖాన్, సందీప్ శర్మ, యుజ్వేంద్ర చాహల్.

# కేకేఆర్‌ను 'ఢీ' కొట్టెదెవరో? నేడే హైదరాబాద్, రాజస్థాన్ క్వాలిఫయర్-2 పోరు

**గెలుపు జోష్‌లో రాయల్స్**

**గాడిన పడకుంటే సన్‌రైజర్స్ కథ కంచికే..**

**రాత్రి 7:30 గంటల నుంచి**



చెన్నై: ఐపీఎల్-17లో ఇదివరకే ఫైనల్ చేరిన కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)ను టైటిల్ పోరులో ఢీకొనబోయే జట్టేదో నేడు తేలనుంది. శుక్రవారం చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్).. రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్)తో అమీతుమీ తేల్చుకోనుంది. క్వాలిఫయర్-1లో కేకేఆర్ చేతిలో అవమానకర ఓటమి ఎదుర్కొన్న ఎస్ఆర్‌హెచ్‌తో పాటు లీగ్ చివరిదశలో వరుసగా నాలుగు మ్యాచ్‌లు ఓడినా బెంగళూరును 'ఎలిమినేట్' చేసిన రాజస్థాన్‌కూ టైటిల్ వేటలో 'క్వాలిఫయర్-2' అత్యంత కీలకం. బ్యాటింగ్ పవర్ హౌజ్‌గా ఉన్న హైదరాబాద్.. స్పిన్‌కు అనుకూలించే చెపాక్ పిచ్‌పై అత్యుత్తమ స్పిన్నర్లు కలిగిన రాయల్స్‌ను ఎదుర్కోనుండటంతో చెన్నైలో మరో రసవత్తర పోరు ఖాయం!

'హెడ్' ఏం చేసేనో?

ఈ సీజన్‌లో హైదరాబాద్ ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (533 పరుగులు), అభిషేక్ శర్మ (413) భీకర ఫామ్‌లో ఉన్నప్పటికీ.. ఆసీస్ ఓపెనర్ గత రెండు మ్యాచ్‌లలో డకౌట్ అవడం హైదరాబాద్‌ను ఆందోళనకు గురిచేసేదే. కోల్‌కతాతో మ్యాచ్‌లో అతడు నిష్క్రమించగానే అభిషేక్ కూడా చేతులెత్తేయడం రైజర్స్‌ను దెబ్బతీసింది. ఈ ఇద్దరూ చెపాక్ పిచ్‌పై రాజస్థాన్ స్పిన్ ద్వయం అశ్విన్, చాహల్‌ను ఏ మేరకు ఎదుర్కుంటారనేది ఆసక్తికరం. కొత్తబంతితో నిప్పులు చెరిగే బౌల్ట్‌తోనూ ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ఓపెనర్లు నిలదొక్కుకుంటేనే హైదరాబాద్‌కు మెరుగైన స్కోరు చేసే అవకాశముంటుంది. గత రెండు మ్యాచ్‌లలో రాణించిన రాహుల్ త్రిపాఠికి తోడు నితీశ్ రెడ్డి, క్లాసెన్ నిలబడితేనే భారీ స్కోరుకు బాటలు వేయొచ్చు. కమిన్స్ నేతృత్వంలోని బౌలింగ్ దళం ప్రదర్శన హైదరాబాద్‌ను భయపెడుతున్నా తక్కువ స్కోర్లు నమోదయ్యే చెన్నై పిచ్‌పై బౌలర్లు సత్తాచాటాలని ఎస్ఆర్‌హెచ్ ఆశిస్తోంది.

సమిష్టితత్వాన్నే నమ్ముకున్న రాయల్స్

ఐపీఎల్-17 ఆరంభంలో నిలకడగా విజయాలు సాధించి తర్వాత తడబడ్డా ఎలిమినేటర్‌లో సమిష్టిగా రాణించిన రాయల్స్.. మరోసారి ఆల్‌రౌండ్ ప్రదర్శననే నమ్ముకుంది. నాకౌట్ దశలో జైస్వాల్ ఫామ్‌ను అందుకోవడం ఆ జట్టు బ్యాటింగ్ బలాన్ని మరింత పెంచేదే. శాంసన్ టచ్‌లోనే ఉండగా మిడిలార్డర్‌లో రియాన్ పరాగ్, షిమ్రన్ హెట్‌మెయర్, రోవ్‌మన్ పావెల్, ధ్రువ్ జురెల్ వంటి హిట్టర్లతో ఆ జట్టు దుర్భేధ్యంగా ఉంది. అంతగా పటిష్టంగా లేని హైదరాబాద్ బౌలింగ్ దళం వీరి దూకుడుకు అడ్డుకట్ట వేయకుంటే ఎస్ఆర్‌హెచ్‌కు తిప్పలు తప్పవు. చెన్నై పిచ్ గురించి అణువణువూ తెలిసిన అశ్విన్‌తో పాటు లెగ్ స్పిన్నర్ చాహల్ రాజస్థాన్ బౌలింగ్‌కు కీలకం కానున్నారు.

పిచ్, వాతావరణం మెరీనా తీరాన ఉన్న చెపాక్‌లో రెండో ఇన్నింగ్స్ కీలకం. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్‌కే మొగ్గుచూపొచ్చు. ఇక్కడ ఛేదన చేసే జట్టుకే విజయావకాశాలు ఎక్కువ కాగా ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లలో రెండోసారి బ్యాటింగ్ చేసిన జట్టే ఐదుసార్లు గెలిచింది. చెన్నైలో గత రెండ్రోజులుగా తేలికపాటి వర్షాలు పడుతుండటంతో వరుణుడు ఈ మ్యాచ్‌ను సాగనిస్తాడా..? అన్నది ఆందోళనపరిచేదే. మ్యాచ్ సమయానికి చెపాక్‌లో వర్షం పడే అవకాశాలున్నట్టు వాతావరణ శాఖ నివేదికలు హెచ్చరిస్తుండటం గమనార్హం.

తుది జట్లు (అంచనా): హైదరాబాద్: హెడ్, అభిషేక్, రాహుల్, నితీశ్, క్లాసెన్, సమద్, షాబాజ్, కమిన్స్, భువనేశ్వర్, వియస్కాంత్, నటరాజన్

రాజస్థాన్: జైస్వాల్, కోహ్లర్, శాంసన్, పరాగ్, జురెల్, హెట్‌మెయర్, పావెల్, అశ్విన్, బౌల్ట్, అవేశ్, చాహల్

# చెమటోడ్చిన సింధు!

**- అష్మిత అదిరే విజయం**

**- మలేషియా మాస్టర్స్ 2024**



కౌలాలంపూర్: వరల్డ్ నం.15, భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు మలేషియా మాస్టర్స్‌లో చెమటోడ్చింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్స్ మ్యాచ్‌లో పి.వి సింధు 2-1తో గట్టెక్కింది. వరల్డ్ నం.54 దక్షిణ కొరియా షట్లర్ సిమ్ యు జిన్‌పై 59 నిమిషాల మ్యాచ్‌లో గట్టెక్కింది. 21-13, 12-21, 14-21తో పి.వి సింధు మూడు గేముల పాటు పోరాడింది. మరోవైపు అష్మిత చాలిహ ప్రీ క్వార్టర్స్‌లో అదిరే విజయం సాధించింది. అమెరికా షట్లర్ బీవెన్ జాంగ్‌ను చిత్తు చేసి క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. మూడో సీడ్ చాలిహ 19-21, 21-16, 12-21తో చాలిహ ముందు తేలిపోయింది. పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జ్ నిరాశపరిచాడు. 13-21, 18-21తో వరుస గేముల్లో ఐదో సీడ్ జియ (మలేషియా) చేతిలో ఓటమి చెందాడు. పురుషుల డబుల్స్‌లో కృష్ణ ప్రసాద్, సాయిప్రతీక్ జోడీ 11-21, 9-21తో చేతులెత్తేసింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్ రెడ్డి, సిక్కి రెడ్డి జంట సైతం 9-21, 15-21తో ఓటమిపాలైంది. మహిళల డబుల్స్‌లో సిమ్రన్ సింగ్, రితికా ఠాకూర్‌లు 17-21, 11-21తో వరుస గేముల్లో రెండో సీడ్ జంట చేతిలో మట్టికరిచారు. ఏడో సీడ్ ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి జంట 18-21, 22-20, 14-21తో మూడు గేముల పోరులో పోరాడి ఓడింది.

# తేజస్ నయా జాతీయ రికార్డు



హెల్సిని: భారత యువ అథ్లెట్ తేజస్ శిర్స్ 110 మీటర్ల హర్డిల్స్‌లో సరికొత్త జాతీయ రికార్డును సృష్టించాడు. ఫిన్‌లాండ్ వేదికగా జరుగుతున్న వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్‌లో భాగంగా పురుషుల 110 మీటర్ల హర్డిల్స్ రేసును 13.41 సెకన్లలోనే పూర్తిచేసి స్వర్ణం గెలవడంతో పాటు నయా జాతీయ రికార్డు నెలకొల్పాడు. 2017లో ఈ రికార్డు (13.48 సెకన్లు) సిద్ధార్థ్ తింగల్య నమోదు చేశాడు. అయితే పసిడి పతకం గెలిచినా తేజస్ మాత్రం పారిస్ ఒలింపిక్స్ క్వాలిఫికేషన్ (13.27 సెకన్లు) మార్కుకు 0.14 సెకన్ల దూరంలో నిలిచాడు. ఇదే టోర్నీలో మహిళల 100 మీటర్ల హర్డిల్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి జ్యోతి యర్రాజీ.. 12.78 సెకన్లతో స్వర్ణం నెగ్గినా ఆమె కూడా పారిస్ ఒలింపిక్స్ అర్హత (12.77 సెకన్లు)కు ఒక్క సెకన్ తేడాతో మిస్ అయింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**